
# నరికేసి ..వదిలేస్తున్నారు



**-జీహెచ్ఎంసి, విద్యుత్‌శాఖ మధ్య సమన్వయ లోపం**
**-రోడ్డు పక్కన కుప్పలుగా పేరుకుపోతున్న చెట్ల కొమ్మలు**
**-చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న ఇరుశాఖల అధికారులు**



**హైదరాబాద్, మే 27,ప్రభాతవార్త:**
వర్షాలు ఈదురు గాలులలకు కూలిన చెట్లను బల్దియా డిఆర్ఎఫ్ బలగాలు వెంటనే తొలగిస్తున్నాయి. అర్బన్ బయో డైవర్సిటీ అధికారులు, పారిశుద్ధ్య విభాగం దీనికోసం చర్యలు తీసుకుంటున్నాయి. ఈసీజన్‌లో నగర వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో పడిపోయిన చెట్లను డిఆర్ఎఫ్ బృందాలు తొలగించాయి. అయినా సిటీలో చలా చోట్ల కొమ్మలు ఎండిపోయి రోడ్డు పక్కన కుప్పలుగా కనిపిస్తున్నాయి. కరెంట్ వైర్లకు తగులుతున్నాయన్న కారణంతో విద్యుత్‌శాఖ అధికారులు కూడా సిబ్బందితో చెట్ల కొమ్మలు కొట్టిపిస్తున్నారు. వాటిని తొలగించకుండా వదిలేయడంతో రోడ్డుపక్కనే ఎండిపోయి వ్యర్థాలుగా మారుతున్నాయి. జీహెచ్ఎంసి,విద్యుత్‌శాఖల మధ్య సమన్వయం లేకనే ఇట్లా జరుగగుతున్నట్లు తెలుస్తుంది. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం తలనొప్పిగా మారిందని బల్దియాలోని ఓ అడిషినల్ కమిషనర్ వ్యాఖ్యానించారు. కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్నచెట్లు, బకొమ్మలను నరికేసి చెతులు దులుపుకుంటున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాకాలానికి నెలరోజుల ముందునుంచే మెయిన్‌రోడ్లు, అంతర్గత రహభదారుల వెంట స్థంబాలు , తీగలకు ఆనుకుని ఉన్నచెట్ల కొమ్మలను విద్యుత్‌శాఖ కట్‌చేయిస్తుంది. అయితే వర్షానికి పడిపోయిన చెట్ల తొట్ల తొలగింపు బాధ్యతను ఓనల్ లెవల్ అర్బన్ బయోడైవర్సిటీ, పారిశుద్ధ్య డిఆర్ఎఫ్ బలగాలు సంయుక్తంగా నిర్వహిస్తాయి. చెట్లు పడిపోయిందని జీహెచ్ఎంసి కాల్ సెంటర్‌కు సమాచారం రాగానే స్థానికంగా ఉన్న మాన్‌సూన్ యాక్షన్ టీంలు రంగంలోకి దిగుతాయి. విద్యుత్‌శాఖలో మాత్రం ప్రత్యేకంగా కాంట్రాక్టర్ నిర్వాహణ బాధ్యతలు అప్పగించారు. కరెంట్ తీగలకు అడ్డుగా ఉన్నచెట్ల కొమ్మలను తొలగించి తరలించాల్సిన బాధ్యత వారిపై ఉంటుందని విద్యుత్‌శాఖ అధికారి తెలిపారు. ఎక్కడైతే కాంట్రాక్టర్ తొలగించకుండా రోడ్లపై పడేస్తే జరిమానా విధించే నిబంధన కూడా ఉంటుందన్నారు.



హైదరాబాద్ వార్త

# పదోతరగతి సప్లమెంటరీ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**



రైటప్: సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్

**హైదరాబాద్,మే 27,ప్రభాతవార్త:**
పదవ తరగతి అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో పదవి తరగతి సప్లిమెంటరీ పరీక్షల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 3నుంచి 13వరకు ఉదయం 9.30నుంచి మధ్యాహ్నం 12.30వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 12186 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని వీరి కోసం 35 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షా సమయంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి 144 సెక్షన్ అమలు చేయాలని పోలీసులకు సూచించారు. పరీక్షాకేంద్రాల్లో శానిటైజ్ చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు అదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులను తీసుకెళ్లెందుకు అనుమతి లేదన్నారు. పరీక్షా కేంద్రాల సమీయంలో జిరాక్స్ మూసివేయాలని ,కేంద్రం గేట్‌వద్ద ఐడెంటీకార్డు , అడ్మిట్ కార్డు పరిశీలించాలన్నారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలు ముందుగానే చేరుకోవాలని కోరారు.

ఈసమావేశంలో జిల్లా విద్యాధికారి ఆర్.రోహిణి, డిసిపి ఎం.బాబురావు, టిఎస్ఆర్‌టిసి డిప్యూటీ ఆర్ఎం కె.మహేష్ కుమార్, డిపిఆర్‌వో అబ్దుల్‌కలీం తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల కౌంటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

**-జూన్4న ఓట్ల లెక్కింపు**
**-ఏర్పాట్లపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ గౌతమ్ సమీక్ష**




మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల కౌంటింగ్ ఏర్పాట్లపై సమీక్షలో మాట్లాడుతున్న మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్

**హైదరాబాద్ మే 27, ప్రభాతవార్త**
మల్కాజ్‌గిరి లోకసభ (పార్లమెంట్) ఎన్నికల కౌంటింగ్‌ను పకడ్బంధీగ నిర్వహించాలని, జూన్ 4న ఓట్ల లెక్కింపు జరుగనున్నందున పూర్తి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను మల్కాజ్‌గిరి ఎంపి ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని విసి మీటింగ్ హాల్‌లో మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్‌బినగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాల ఏఆర్‌ఓలతో కౌంటింగ్ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ జూన్ 4న ఓట్ల లెక్కింపును ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగ పకడ్బంధీగ నిర్వహించాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద తీసుకోవలసిన చర్యల గురించి ఏఆర్‌ఓలకు కలెక్టర్ సూచనలు చేశారు. జూన్ 4వ తేదీన ఉదయం 8గంటలకు కౌంటింగ్ ప్రక్రియ మొదలు పెట్టటం జరుగుతుందన్నారు. కౌంటింగ్‌కు కావలసిన టేబుల్స్ నియోజకవర్గాల వారీగ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గంకు 28టేబుల్స్, మల్కాజ్‌గిరికి 20టేబుల్స్, కుత్బుల్లాపూర్‌కు 28టేబుల్స్, కూకట్‌పల్లికి 20టేబుల్స్, ఉప్పల్‌కు 20టేబుల్స్, ఎల్‌బినగర్‌లో 28టేబుల్స్, సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో 14టేబుల్, ఇక పోస్టల్ బ్యాలెట్స్‌కు సంబంధించి 20టేబుల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు కీసర మండలం బోగారంలోకి హోళీ మేరి కాలేజీలో కౌంటింగ్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఎల్‌బి నగర్ నియోజకవర్గంకు సంబంధించి ఓట్ల లెక్కింపు సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఓట్ల లెక్కింపు సిఎస్ఐ ఇన్సుస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వెస్లీ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇన మల్కాజ్‌గిరి ఎంపి పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ హోళీ మేరీ కాలేజీలోనే నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు పకడ్బంధీగ నిర్వహించాలన్నారు. ఎలాంటి సంఘటనలు జరగకుండ పకడ్బంధీగ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే లోపలికి అనుమతించటం జరుగుతుందన్నారు. మొబైల్ ఫోన్లు లోపలికి అనుమతించటం జరగదన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కల్గకుండ కౌంటింగ్ హాల్‌లో టేబుల్స్,సిసి కెమెరాలు, విద్యుత్, ఇంటర్నెట్,ఫ్యాన్స్ వంటి మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బందికి టీ,స్నాక్స్,భోజన సదుపాయాలు కూడ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డి, డిఆర్‌ఓ హరిప్రియ, ఏడు నియోజకవర్గాల ఏఆర్‌ఓలు, ఎన్నికల సెల్ సూపరిండెంట్ రాజేశ్వర్‌రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా గరుడవాహన సేవ



గరుఢవాహన వాహన సేవ నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 27 ప్రభాతవార్త:**
వేదపండితులు మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ కలియుగప్రత్యక్షదైవం శ్రీనివాసుడి గరుఢవాహన వాహన సేవ మహోత్సవం సోమవారం రాత్రి ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ గుడిదేవుని రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు, ఆలయం వంశీయుకులు గుడిదేవుని శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయుల సమక్షంలో రమణీయంగా సాగింది. ఉదయం సుప్రభాతసేవ, పుణ్యాహవాచనము, బిందెతీర్థము, బాలభోగము, బలిహరణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకీసేవ కార్యక్రమాన్ని శోభాయమానంగా నిర్వహించారు. మహానివేదన, హారతి, మంత్రపుష్పం కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రబంధపారాయణం, మహానివేదన, హవనం, హారతి, మంత్రపుష్పం జరిగింది. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడైన అలివేలుమంగా సమేత ఈ ఉత్సవాన్ని పాంచరాత్రాగమ శాస్త్రానుసారంగా జరిగింది. అనంతరం 'గరుడవాహనసేవ' చిక్కడపల్లి శ్రీనివాసపురం తిరువీధుల గుండా వేదపండితుల మంత్రోచ్చారణలతో, మంగళవాయిద్యాల నడుమ సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ గుడిదేవుని రాజేంద్రనాథ్‌గౌడ్ సతీమణి జి.సువర్ణలత, కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్-జి.కీర్తి దంపతులు తదితరులు పాల్గొన్నారు. కాగా మంగళవారం శ్రీవారి శృంగార రథోత్సవ సేవ ఉంటుందని అధికారులు తెలిపారు.

# కొండెక్కిన కోడి..!



**-కూరగాయలతోపాటు పెరుగుతున్న చికెన్ ధరలు**
**-సరఫరా తగ్గడమే కారణమంటున్న వ్యాపారులు**
**-ప్రస్తుతం కిలో చికెన్ ధర రూ. 280**

**హైదరాబాద్, మే 27,ప్రభాతవార్త:**
ప్రస్తుతం మార్కెట్‌లో పెరిగిన చికెన్ ధరలు చూస్తుంటే నాన్‌వెజ్ ప్రియులు హడలెత్తిపోతున్నారు. జంటనగరాల్లో చికెన్ కొరత తీవ్రంగా ఉంది. డిమాండ్‌కు సరఫరా లేకపోవడం వల్ల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. ఫాంల వద్ద బర్డ్స్(కోళ్లు) లేకపోవడంతో ధరలు పెంచేస్తున్నారు. వ్యాపారులపై పడుతున్న భారాన్ని తగ్గించుకునేందుకు వారు చికెన్ ధరలు పెంచేస్తున్నారు. సాధారణ రోజుల్లో జంటనగరాల్లో రోజుకు దాదాపు 600 నుంచి 750 టన్నులకు పైగా చికెన్ వినియోగం అవుతున్నట్లు వ్యాపారులు తెలుపుతున్నారు. ఇక ఆదివారం, పండుగ దినాల్లో ఇది మరింత ఎక్కువగా ఉంటుందని తెలుపుతున్నారు. కానీ ఇటీవల కొంతమేర కొరత ఏర్పడిందని చెబుతున్నారు. శివారు ప్రాంతాల్లో దాదాపు 80కోళ్లఫారాలు ఉన్నాయి. వీటి నుంచే ప్రతిరోజూ నగరంలోని చికెన్ సెంటర్లకు సరఫరా చేస్తున్నారు. పక్క రాష్ట్రాలనుంచి కొద్దిమొత్తంలో కోళ్లను దిగుమతి చేసుకుంటున్నట్లు వ్యాపారులు తెలుపుతున్నారు.

**సరఫరా తగ్గడంతో పెరిగిన ధరలు..**
జంటనగరాల్లో దాదాపు 10వేలకు పైగా చికెన్ వ్యాపారులు ఉన్నారు. సాధారణ రోజుల్లో ఒక్కో వ్యాపారి రోజుకు 700నుంచి 1600కేజీల చికెన్ అమ్మకాలు చేస్తున్నారు. అయితే కోళ్ల సరఫరా తగ్గిపోవడంతో అమ్మకాలు కూడా తగ్గినట్లు ఎల్‌బినగర్‌లోని ఓల్‌సేల్ చికెన్ వ్యాపారి షరీఫ్ వెల్లడించారు. ఇటీవల ఎండలు మండిపోవడం, వేడి గాలులు తీవ్రతతో ఫారాల్లోని కోళ్ల చనిపోయతున్నాయని అందుకే ఉత్పత్తులు తగ్గిపోతున్నాయని తెలుపుతున్నారు. గతనెలలో కిలో 180 పలికిన చికెన్ ధర కొద్దిరోజులుగా పెరుగుతూ నుంచి 200 లనుంచి 220 వరకు పలికింది. కానీ ప్రస్తుతం ఒక్కసారిగా పెరిగి 280పలుకుతుంది. ఇక స్కిన్‌తో కలిపి అమ్మే చికెన్ కిలో 250 ఉండగా లైవ్‌బర్డ్ (కోడి) అయితే కిలో 170 నుంచి 180 రూపాయలు పలుకుతోంది. ఇలా ఒకపక్క హోటళ్లు, మరోపక్క రకరకాల ఫంక్షన్లకు అవసరమైన చికెన్‌ను కొనుగోలు చేస్తున్నారు. దీంతో సామాన్య ప్రజలు చికెన్ కొనుగోలు చేయాలంటే చాలాచోట్ల స్టాక్ లేకపోవడం ఉన్నచోట ధరలు పెంచి అమ్మడం చేస్తున్నారు. దీంతో మాంసం ప్రియులు కిలో కొనుగోలు చేసేవారు అరకిలోతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

# వాట్సాప్‌లో అసభ్య మెసేజ్‌లు... పోర్న్ వెబ్‌సైట్‌లో ఫోటోలు

**-ప్రేమను తిరస్కరించినందుకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగికి వేధింపులు**
**-ముంబైలో నిందితుడి అరెస్టు**

**గచ్చిబౌలి, మే 27 ప్రభాతవార్త :** ప్రేమను తరస్కరించినందుకు నగరానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని ముంబైకి చెందిన యువకుడు వేధింపులకు గురి చేశాడు. వాట్సాప్‌లో పలు నెంబర్లతో అసభ్య మెసేజ్‌లు పెడుతుండడంతో పాటు పోర్న్ వెబ్‌సైట్‌లో యువతి ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురి చేయడంతో యువతి సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముంబైలో యువకుడిని అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్ మీద నగరానికి తీసుకువచ్చారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈసంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఈస్ట్ ముంబై గారెగావ్ పరిధిలోని జయప్రకాశ్‌నగర్‌కు చెందిన అభిషేక్ మోహన్ కీర్తికర్(42) ముంబైలోని ఓ కంపెనీలో మార్కెటింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. అక్కడే ఐటి ఉద్యోగినిగా పనిచేస్తున్న నగరానికి చెందిన యువతిలో పరిచయం పెంచుకున్నాడు. కొన్ని రోజుల తరువాత ప్రేమిస్తున్నానని చెప్పడంతో యువతి తిరస్కరించింది. యువతి తన ప్రేమను తిరస్కరించిందని కక్ష పెంచుకున్న కీర్తికర్ యువతిని వేధించసాగాడు. దీంతో యువతి పోలీసులకు పిర్యాదు చేసింది. అనంతరం ఉద్యోగ రిత్యా హైదరాబాద్ నగరానికి వచ్చి ఇక్కడే సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తుంది. కాగా తన ప్రేమను తిరస్కరించిందని యువతి మీద కోపం పెంచుకున్న కీర్తికర్ పలు గుర్తు తెలియని ఫోన్ నెంబర్ల ద్వారా యువతి ఫోన్‌కు అసభ్య మెసేజ్‌లు చేయడంతో పాటు యువతి ఫోటోలను పోర్న్ వెబ్‌సైట్‌లో పెట్టి వేధింపులకు గురిచేశాడు. దీంతో గత ఫిబ్రవరిలో యువతి గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించింది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు అభిషేక్ మోహన్ కీర్తికర్‌ను ముంబైలో అరెస్టు చేసి ట్రాన్సిట్ వారెంట్ మీద నగరానికి తీసుకువచ్చారు. ఈమేరకు సోమవారం కూకట్‌పల్లి కోర్టులో హాజరుపరిచారు.

## మాదకద్రవ్యాలు అమ్ముతూ విలాసవంతమైన జీవితం గడుపుతున్న విద్యార్థి అరెస్టు..

**జీడిమెట్ల, మే 27, ప్రభాతవార్త :** తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో మాదక ద్రవ్యాలను అమ్ముతూ విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న ఓ విద్యార్థిని అరెస్టు చేసిన సంఘటన సూరారం పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం సోమవారం ఉదయం సూరారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా గాజులరామారం మెట్రో ఫంక్షన్ హాల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న యువకుని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఎండిఎంఏ అమ్ముతున్న జబిన్ (22) అనే కేరళ విద్యార్థిని అరెస్టు చేశారు. నిందితుడి నుండి 6గ్రాముల ఎండిఎంఏను స్వాధీనం చేసుకున్నారు. జబిన్‌కు హైదరాబాద్‌కు చెందిన బిజ్జు అచ్యుతన్ అనే వ్యక్తి ఫిల్మ్‌నగర్ (లోటస్‌ఫాండ్) వద్ద సప్లై చేసినట్లు పోలీసులకు తెలిపాడు. నిందితున్ని అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ప్రైవేటు కళాశాలలో పనికి చేరిన వ్యక్తి అదృశ్యం

**గచ్చిబౌలి, మే 27 ప్రభాతవార్త :** ప్రైవేటు కళాశాలలో పనికి చేరిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నిజామాబాద్ జిల్లా లింగంపేట్ గ్రామం హనుమాన్ నగర్‌కు చెందిన కొత్త రమేష్(30) ఈనెల 14వ తేదీన నగరానికి వచ్చాడు. మే 15వ తేదీ నుంచి కొండాపూర్ శ్రీచైతన్య జూనియర్ కళాశాలలో హౌజ్‌కీపింగ్ పనికి చేస్తు కళాశాల అవరణలోనే నివాసం ఉంటున్నాడు. కాగా ఈనెల 20వ తేదీన బీడీలు తీసుకువస్తానని చెప్పి బయటకు వెళ్లిన రమేష్ కనిపించకుండా పోయాడు. దీంతో కళాశాల నిర్వాహకులు రమేష్ కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, రమేష్ తల్లి సోమవారం గచ్చిబౌలి పోలీసులను ఆశ్రయించింది. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఫిట్‌లెస్ స్కూల్ బస్సులు

**- గ్రేటర్‌లో మొత్తం 11,854 బస్సులు -4,500 బస్సులు ఫిట్‌నెస్‌కు పరీక్షలు పూర్తి**




**హైదరాబాద్, 26 ప్రభాతవార్త**
ఏటా విద్యార్థులు ప్రయాణించే బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు లోపభూయిష్టంగా జరుగుతున్నాయి. కొందరు ఆర్టీఏ సిబ్బంది డబ్బులు తీసుకొని చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఏటా తరచూ పాఠశాల, కళాశాల బసుసలు, వ్యాన్లు, పిల్లలను స్కూళ్లకు తీసుకెళ్లే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నాయి. 10-15 ఏళ్లు దాటిన వ్యాన్లను కొన్ని రంగులు వేసి కొత్తవిగా చూపుతున్న పరిస్థితి నెలకొంది.

జూన్ 12న పాఠశాలలు తెరిచేలోపు ప్రతి బస్సు సంబంధిత రవాణా శాఖ వద్ద ఫిట్‌నెస్ పరీక్ష చేసుకొని ధృవీకరణ పత్రం తీసుకోవాలి. మరో 15 రోజుల్లో పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే బడి బస్సులు, వ్యాన్లకు సంబంధించి ఫిట్‌నెస్ పరీక్షలు మొదలు పెట్టాల్సిన అవసరం ఉంది. గతేడాది పాఠశాలలు ప్రారంభమైన తర్వాత కూడా 1,500 వరకు బస్సులు ఫిట్‌నెస్‌కు దూరంగా ఉన్నట్లు ఆర్టీసి అధికారులు నోటీసులు జారీ చేశారు.గ్రేటర్ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల రవాణాశాఖ పరిధిలో 11,854 విద్యాసంస్థల బస్సులు ఉన్నాయి. వీటిలో ఇప్పటి వరకు 4,500 విద్యా సంస్థల బస్సులకు ఫిట్‌నెస్ పరీక్ష పూర్తయింది. ఇందులో 20శాతం బస్సులు నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో అధికారులు అన్‌ఫిట్‌గా తేల్చేశారు. విద్యా సంస్థల బస్సులు నిబంధనలను ఖచ్చితంగా పాటించాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. పిల్లల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని విద్యా సంస్థల యాజమాన్యాలకు సూచనలు చేశారు.

**మోటార్ వాహనాల చట్ట ప్రకారం స్కూల్ బస్సు పాటించాల్సిన నియమాలు..**
-రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ),
-వ్యాలీడ్ ఇన్స్యూరెన్స్ సర్టిఫికెట్, వ్యాలీడ్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్,
-పర్మిట్, ట్యాక్స్ పేమెంట్ రశీదు (బకాయిలు లేకుండా)
-పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్,
-డ్రైవింగ్ చేసే డ్రైవర్ లైసెన్స్ తప్పక వాహనంతో ఉండాలి.
-ప్రభుత్వ సూచనల మేరకు ఐదు రకాల వాహనాల వేగానికి కళ్లెం వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వాటిలో విద్యా సంస్థల బస్సులు కూడా ఉన్నాయి. ఫిట్‌నెస్‌కు ముందే ఆయా వాహనాల్లో వేగ నియంత్రణ పరికరాలు ఉండేలా చూడాల్సి ఉంటుంది.
-తెలంగాణ మోటార్ వెహికల్ రూల్స్ 1989 ప్రకారం రూల్ నంబర్ 186జీ ప్రకారం తెలంగాణలో విద్యా సంస్థల బస్సులు పూర్తి పసుపు రంగులో ఉండాలి. ఆ బస్సుపై పెద్ద అక్షరాలతో స్కూల్ బస్సు అని రాయడం తప్పనిసరి.
-వాహనం డ్రైవర్ 60 సంవత్సరాలకు మించి ఉండరాదు. డ్రైవర్‌కు సంబంధించిన ఆరోగ్య వివరాలు బస్సులో అతికించాలి.
కనీసం ఐదు సంవత్సరాల డ్రైవింగ్ అనుభవం ఉండాలి.
-వాహనంలో ఫిర్యాదుల పట్టికను ఏర్పాటు చేసి ఫిర్యాదులను ప్రతి నెలకు ఒకసారి పరిశీలించాలి.
-ప్రతి వాహనంలో అత్యవసర ద్వారం పెట్టాలి. పెద్ద అక్షరాలతో రాయించాలి. వాహనంలో ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలి.
-ప్రతి బస్సులో విద్యార్థుల పేర్లు, ఇంటి చిరునామా, తరగతులు, దిగాల్సిన ప్రదేశం పేర్ల పట్టికతో పాటు రూట్ మ్యాప్ తప్పనిసరి ఉండాలి.
-విద్యార్థులు బస్సను ఎక్కడం, దిగడం విషయాన్ని గ్రహించేందుకు కన్వెక్స్ క్రాస్ అద్దాలుండాలి. ప్రతి బస్సులో కూర్చున్న విద్యార్థులు డ్రైవర్‌కు కన్పించేలా పెద్ద అద్దం పెట్టాలి.
-బస్సులు సీట్ల కింద విద్యార్థుల బ్యాగులు పెట్టుకునేందుకు అరలు ఏర్పాటు చేయాలి.
-రవాణా శాఖ ఇచ్చే శిక్షణలో డ్రైవర్ పాల్గొనాల్సి ఉంటుంది. సంవత్సరానికి ఒకసారి విద్యార్థులచే రోడ్ సేఫ్టీ డేను నిర్వహించాలి.


## గుట్టు చప్పుడు కాకుండా గంజాయి తరలిస్తున్న నిందితుడి రిమాండ్




విలేకరుల సమావేశంలో గంజాయిని ప్రదర్శిస్తున్న పోలీసులు

**కంటోన్మెంట్, మే 27 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ రైల్వే పోలీసులు, ఆర్‌పీఎఫ్ సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో సోమవారం అన్ని ఫ్లాట్‌ఫాంలు, రైళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఒడిశా నుంచి మహారాష్ట్రకు అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్‌ను గుట్టు రట్టు చేశారు. 62 కేజీల గంజాయితో ఒడిశా రాష్ట్రానికి చెందిన ఒక గంజాయి పెడ్లర్‌ను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రం మోహనా నుంచి మహారాష్ట్రలోని నాందేడ్‌కు ఎండు గంజాయిని రవాణా చేసి పేదలకు ఎక్కువ ధరకు విక్రహిస్తారు. సోమవారం గజపతి జిల్లా లుద్రు గ్రామానికి చెందిన ధనుర్జ్య నాయక్ కుమారుడు చాంద్ నాయక్ (30) గంజాయి తరలిస్తుండగా అదుపులోకి తీసుకుని విచారించగా ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా మోహన గ్రామానికి చెందిన మిహిర్ ప్రధాన వ్యాపారని, అదే ప్రాంతానికి చెందిన అతని పార్టనర్ చిదాలతో పాటు మరో ఇద్దరు నిందితులు ఉన్నట్లు తెలుసుకున్నారు. వారంతా పరారీలో ఉన్నారు. వీరంతా గంజాయి తీసుకొని రైలులో తరలిస్తుండగా తనీఖీలో చాంద్‌కఉమార్ చిక్కాడు. పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ. 15లక్షల 50వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## సీడ్స్, ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన పోలీసులు



చిన్నకోడూరులో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎస్ఐ బాలకృష్ణ

**చిన్నకోడూరు/కొండపాక, మే 27, ప్రభాతవార్త:** చిన్నకోడూరు మండల కేంద్రంలోని సీడ్స్, అండ్ ఫర్టిలైజర్ షాపులను చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ, వ్యవసాయ అధికారి జయంత్తో కలిసి సోమవారం సిద్దిపేట సీపీ డా.అనురాధ ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. షాపులోని స్టాక్, డెలివర్ రిజిస్టర్లు, బిల్ బుక్ తదితర రికార్డులను తనిఖీ చేశారు. షాపులో ఉన్న సీడ్స్, ఫర్టిలైజర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బాలకృష్ణ మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన విత్తనాల పురుగుల మందులు అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. తరచుగా ఈ షాపులను తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. రైతులను మోసం చేయాలని చూసే షాపుల యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. విత్తనాలు కానీ ఎరువులు కానీ కొన్న వెంటనే రశీదు తీసుకోవాలన్నారు. ఎక్కడైనా నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, పురుగుల మందులు అమ్మినట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీసు కమిషనరేట్ కంట్రోల్ రూం 8712667 100కు సమాచారం అందించాలన్నారు.

**దుద్దెడలో :** కొండపాక మండల పరిధిలోని దుద్దెడ గ్రామంలోని సీడ్స్, ఫర్టిలైజర్ షాపును త్రీ టౌన్ సీఐ విద్యాసాగర్ సోమవారం వ్యవసాయ అధికారి ప్రియదర్శనితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు.

## నేడు అతిథి హోటల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**జహీరాబాద్/న్యాల్‌కల్, మే 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో విద్యను ఆర్జించిన విద్యార్థులు జహీరాబాద్ పట్టణంలోని అతిథి హోటల్‌లో ఈ నెల 28న పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జరుపుకుంటున్నామని విద్యార్థి మడపతి రామయ్య స్వామి తెలిపారు. ఉదయం 11.30గంటలకు ప్రారంభమయ్యే పూర్వ విద్యార్థుల కార్యాక్రమానికి నాడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులను, కలిసి చదువుకున్న స్నేహితులతో పాటు వారి కుటుంబ సభ్యులు హాజరవుతున్నారన్నారు.

## ఉప్పరిగూడెం కొనుగోలు కేంద్రం వద్ద దోపిడి

### -రైతులను దోచుకుంటున్న లారీ డ్రైవర్లు



రైతుతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఈశ్వర్ రాణి

**చౌటకూరు, మే 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఉప్పరిగూడెం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద లారీ డ్రైవర్లు రైతులను దగా చేస్తూ అందిన కాడికి దోచుకుంటున్నారు. గ్రామ రైతుల కథనం ప్రకారం... కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం బస్తాలను తరలించేందుకు బస్తా ఒక్కింటికి 3 రూపాయలను లారీ డ్రైవర్లు డిమాండ్ చేస్తున్నారు. లారీ డ్రైవర్ల వైఖరితో విసిగి వేసారి పోయిన రైతులు ఐకెపి అధికారికి ఫిర్యాదు సైతం చేశారు. ఇటీవలే మండలంలోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి రైతులకు ఇబ్బందుల కల్గకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను, కేంద్రం నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసిన కలెక్టర్ ఆదేశాలు బేఖాతరు చేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారు. విషయం తెలుసకున్న తహసీల్దార్ ఈశ్వర్‌రాణి లారీ డ్రైవర్లతో మాట్లాడగా రైసు మిల్లుల వద్ద 4, 5 రోజులు వేచి ఉండాల్సి వస్తోందని, అందుకు తినడానికి తిండి కొరకు రైతుల వద్ద డబ్బులు అడిగినట్లు తెలిపారు.

## అమ్మ ఆదర్శ పాఠశాలలను పరిశీలించిన ఎంఈఓ

**పుల్‌కల్, మే 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దరెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను సోమవారం మండల విద్యాధికారి డి అంజయ్య పరిశీలించారు. పుల్కల్ మండలంలో 19 పాఠశాలల్లో 81.7లక్షలతో 27 పనులు, చౌటకూరు మండలంలో 15 పాఠశాలల్లో 47.25లక్షలతో 18 పనులు కొనసాగుతున్నాయని ఎంఈఓ అంజయ్య వివరించారు. మే నెలాఖరుల లోగా అన్ని పనులు పూర్తి కావాలని, జూన్ 12న పాఠశాలల పున: ప్రారంభం రోజున విద్యార్థులకు అందుబాటులో ఉండేలా పనులు పూర్తి చేసి పేయింటింగ్ పనులు సైతం పూర్తి కావాలని సంబంధితులకు సూచించారు. కార్యక్రమంలో ఏఈ శశికుమార్ పాల్గొన్నారు.

## రసాయనాల వినియోగం తగ్గించాలి

**చిన్నశంకరంపేట,మే26,ప్రభాతవార్త:** సేంద్రియ పద్ధతిలో పంటలను పండిస్తే రైతులకు అధిక లాభాలు వస్తాయని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్ తెలిపారు. సోమవారం మండలంలోని టీ.మాందాపూర్, చందంపేట గ్రామాలలోని రైతులకు అవగాహన కల్పించారు. పంట మార్పిడీతో భూసారం పెరుగుతుందన్నారు. వీత్తనాలను కోనుగోలు చేసిన వెంటనే రశీదులను తప్పిసరిగా తీసుకోవాలని, విడి విత్తనాలను కోనుగోలు చేయవద్దన్నారు. పంటలు పూర్తి అయ్యే వరకు రశీదులు భద్ర పరుచుకోవాలని సూచించారు.

## సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన అనిల్‌రెడ్డి

**వర్గల్, మే 27 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో యువజన కాంగ్రెస్ గజ్వేల్ నియోజకవర్గ నాయకుడు అనిల్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉండి కార్యకర్తలకు న్యాయం చేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపినట్లు పేర్కొన్నారు. సిఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో సల్మాన్ హుస్సేన్, నందకుమార్, గోపాల్‌యాదవ్ ఉన్నారు.

## 34 పాఠశాలలకు 2220 మందికి స్కూల్ డ్రెస్‌లు



మనూర్‌లో మహిళ శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఆర్‌డిఓ

**మనూర్, మే 27, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని 34 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందుకుంటున్న 2220 మది విద్యార్థులకు ఒక జత బట్టలు అవసరమని డిఆర్‌డిఓ అధికారి సంగారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రమైన్ మనూర్‌లోని మహిళా శక్తి కుట్ట కేంద్రాన్ని పరిశీలిచారు. ఈ సందర్భంగా అధికారి జంగారెడ్డి కేంద్రం నిర్వహకులకు పలు సూచనలు చేశారు. బట్టల కుట్టు నాణ్యవంతంగా ఉండేలా చూడాలని సూచించారు. విద్యా సంత్సరం ఆరంభం లోగా పాఠశాలలకు బట్టలు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో డిపిఎం జయ శ్రీ, ఏపిఎం వంశీకృష్ణ, సిసిలు పాల్గొన్నారు.

# జాగ్రత్తలు పాటించండి..నాణ్యమైన విత్తనాలు అందుకోండి

**న్యాల్‌కల్ మండలంలో..**

**న్యాల్‌కల్, మే 277, ప్రభాతవార్త:** పంటల అధిక దిగుబడి కొరకు నాణ్యమైన విత్తనాలను విత్తుకోవాల్సి ఉంటుందని, అందుకు రైతులు నాణ్యమైన విత్తనాలను కొనోగోలు చేసుకునేందుకు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని మండల వ్యవసాయ అధికారిణి లావణ్య సూచించారు. సోమవారం మండల పరిధిలోని హద్నూర్, వడ్డి, ఖలీల్‌పూర్, బసంత్‌పూర్, చీకుర్తి, శంశల్లాపూర్, చాల్కి, మిర్జాపూర్(ఎన్) గ్రామాల్లో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా క్లస్టర్ ఏఈఓలు రైతులకు సూచనలు చేశారని మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య పేర్కొన్నారు. ప్రభుత్వంచే గుర్తింపు పొందిన దుకాణాల్లోనే రైతులు విత్తనాలు, ఎరువులు, మందులను కొనుగోలు చేయాలని, దుకాణం నుంచి విధిగా రశీదులను అందుకుని పంట దిగుబడి అయ్యే వరకు రశీదును తమ దగ్గరే అంటిపెట్టుకోవాలని సూచించారు. సీలు ఉన్న ప్యాకెట్లనే తీసుకోవాలని, లూజ్‌గా విత్తనాలు కొనవద్దని సూచించారు. సీలు ప్యాకెట్‌పై మ్యానుఫ్యాక్చరింగ్ తేదీ, విత్తనం వాడే ఆఖరు తేదీలను రైతులు పరిశీలించుకోవాలన్నారు నాణ్యమైన విత్తనాలు సాగు చేసుకుంటే పంట అధిక దిగుబరి వచ్చి ఆర్థికంగా స్థిరపడే అవకాశాలు ఉంటాయని ఏఓ లావణ్య రైతులకు సూచించారు.

**కౌడిపల్లి మండలంలో..**

**కౌడిపల్లి, మే 27, ప్రభాతవార్త:** జిల్లా అధికారులతో అధీకృత (లైసెన్స్) కల్గిన డీలర్ల వద్దనే రైతులు విత్తనాలను కొనుగోలు చేయాలని కౌడిపల్లి డివిజన్ వ్యవసాయ శాఖ ఏడిఏ పుణ్యవతి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రాయిలాపూర్, వెంకట్రావ్ పేట, సదాశివపల్లి, బూరుగడ్డ, బుజిరంపేట, మంతాయిపల్లి తాండ తదితర గ్రామాల్లో ఎడిఏ పుణ్యవతి, ఏఓ స్వప్నజాదవ్‌ల ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ పుణ్యవతి మంతాయిపల్లి తాండ గిరిజన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ వానా కాలం విత్తనాలు కొనేముందు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోని కొనుగోలు చేయాలని హితవు పల్కినారు. కార్యక్రమంలో వీరితోపాటు ఆయా గ్రామా లకు చెందిన రైతులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు పాల్గొన్నారు.

**ములుగు మండలంలో..**

**ములుగు, మే 27 (ప్రభాతవార్త):** లైసెన్స్ ఉన్న డీలర్ల వద్దనే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని ఏఈఓ పృథ్వీరాజ్ అన్నారు. సోమవారం ములుగు మండల పరిధిలోని నర్సంపల్లి, అలీనగర్, కొట్యాల గ్రామాల్లో రైతులకు విత్తన కొనుగోలుపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ విస్తరణాధికారి పృథ్వీరాజ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఖచ్చితంగా లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వాటికి రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని, దానిపై విత్తన కంపెనీ పేరు, రకం, లాట్ నెంబర్ వంటి వివరాలు రాపించి దానిని పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని తెలిపారు. విత్తన ప్యాకెట్లపై తయారైన తేదీ, కాలం ముగిసే తేదీని తప్పనిసరిగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వంగ మధుసూదన్‌రెడ్డి, అలీనగర్ మాజీ సర్పంచ్ భూపాల్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

**కంగ్టి మండలంలో..**

**కంగ్టి, మే 27 ప్రభాతవార్త:** మండలంలోని ఫర్టిలైజర్ దుకాణా డీలర్లు రైతులకు నకిలీ విత్తనాలు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని కంగ్టి మండల వ్యవసాయ అధికారి ప్రవీన్‌చారి అన్నారు. సోమవారం కంగ్టి మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులకు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తడ్కల్, జంగి బి, బోర్గి, నాగూర్ బి, తుర్కవాడగామ్, గాజులపాడ్ తదితర గ్రామాల్లో రైతు సదస్సులు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో..**

**మర్కుక్, మే 27 (ప్రభాతవార్త):** పంట నష్టం జరిగితే రైతుకు రశీదే కీలక ఆధారం కాబట్టి రైతులు విత్తన కొనుగోలు సమయంలో తప్పనిసరి రశీదు తీసుకొని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగేందర్‌రెడ్డి రైతులకు సూచించారు. సోమవారం మండలకేంద్రం మర్కుక్ రైతు వేదికలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో పంటల సాగు విధానంలో పంట ఉత్పత్తులను అధికంగా సాధించాలంటే శ్రేష్టమైన విత్తనాన్ని ఎంచుకోవడం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓలు రజినీకాంత్, విష్ణువర్ధన్, భానుశ్రీ, రైతులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్ మండలంలో..**

**జగదేవ్‌పూర్, మే 27 (ప్రభాతవార్త):** పంటలు సాగు చేసేందుకు విత్తన ఎంపిక ప్రధానమని జగదేవ్‌పూర్ మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని తీగుల్, తిమ్మాపురం, అనంతసాగర్, ధర్మారం, కొత్తపేట, అంతాయగూడ, తీగుల్‌నర్సాపూర్, పలుగుగడ్డ, మాందాపూర్, దౌలాపూర్ గ్రామాల్లో రైతులకు విత్తన కొనుగోలు విషయంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి విత్తనం ఎంపికతో మంచి దిగుబడి అందిస్తుందని, ప్రతి రైతు విత్తనం కొనేటప్పుడు విధిగా రశీదు తీసుకోవాలని, రశీదును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలన్నారు. రైతులు అవగాహన లేక పత్తి విత్తనాలలో ఒకే రకం విత్తనానికి ఎక్కువ మొగ్గు చూపుతున్నారని, అలా కాకుండా అన్ని రకాల కంపెనీలు ఒకే విధంగా దిగుబడి ఇస్తాయని డీలర్లు సైతం ఒకే కంపెనీ విత్తనానికి డిమాండ్ కల్పించవద్దని అన్నారు. రైతులు వివిధ పంటలలో అధిక దిగుబడులు పొందేందుకు పచ్చిరొట్ట విత్తనాలను ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు కృష్ణమూర్తి, ఖలీల్, శరణ్య, భాను, కిరణ్, మమత తదితరులు పాల్గొన్నారు.



రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్న ఏఓ లావణ్య



మంతాయిపల్లి తాండలో గిరిజన రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగహన కల్పిస్తున్న ఎడిఏ పుణ్యవతి

**కొల్చారం మండలంలో..**

**కొల్చారం, మే27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వరిగుంతం, సంగాయిపేట, అంసాన్‌పల్లి తదితర గ్రామాల్లో సోమవారం మండల వ్యవసాయ అధికారి శ్వేత కుమారి ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు విడి విత్తనాలను కొనుగోలు చేయరాదని, రైతులు విత్తనాలను కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదును తప్పనిసరిగా తీసుకోఎవాలన్నారు. విత్తన ప్యాకెట్, బిల్లును పంట కాలం పూర్తయ్యే వరు భద్రంగా దాచుకోవాలన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఏఈవవోలు, రైతులు తదితులు పాల్గొన్నారు

# ప్రశాంతంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



కొమురవెల్లి మండలంలో ఓటు హక్కును వినియోగించుకున్న పట్టభద్రులు

**కొమురవెల్లి, మే 27, ప్రభాతవార్త :** ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయ ంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్‌లో భాగంగా పట్టభద్రులైన ఓటర్లు ఉత్సహంగా తరలివచ్చి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మండలంలో 687 మంది పట్టభద్ర ఓటర్లు ఉండగా 587 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వంద మంది ఓట్లరు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. మొత్తం మీద మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

**చేర్యాల మండలంలో..**

**చేర్యాల,మే27,ప్రభాతవార్త :** నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఉప ఎన్నిక సోమవారం ప్రశాంతంగా ముగిసింది.సిద్దిపేట జిల్లాల్లోని చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు,దూల్మిట్ట మండలాల్లో జరిగిన పట్టభద్రుల ఎన్నికకు అధికారులు ముందస్తు ఏర్పాటు చేశారు.నాలుగు మండలాల్లో 5 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఉదయం 8గం:ల నుండే పట్టభద్రులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సదుపాయాలు అధికారులు కల్పించారు.ఎప్పటికప్పుడు సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి,పోలీస్ కమీషనర్ డా.అనురాధ పోలింగ్ కేంద్రాలను సందర్శించి,పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలింగ్ సిబ్బందికి తగిన సూచనలిస్తూ,పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి తెలిపారు.ప్రశాంతమైన వాతవరణంలో సాయంత్రం వరకు పట్టబద్రుల ఎన్నిక ప్రశాంతంగా ముగిసింది.

# అధికారులు రాని సమావేశాలెందుకు?

### -పదవీ కాలం ముగుస్తున్నా సమస్యలపై స్పందించరా

### -సర్వసభ్య సమావేశంలో సభ్యుల మండిపాటు

**పుల్కల్, మే 27, ప్రభాతవార్త:** ఐదేళ్ల పదవీ కాలం పూర్తికావస్తున్నా గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలపై అధికారులు స్పందించకపోవడం విచారకరమని మండల సభ్యులు మండిపడ్డారు. సమావేశాలకు అధికారులు రాకుంటే సమావేశాలతో ప్రయోజనం ఏమిటని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఎంపిపి అధ్యక్షురాలు చైతన్య విజయ భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించి ప్రజల నుంచి మెప్పు పొందలేకపోతున్నామని, ప్రజలు తమపై పెట్టుకున్న ఆశలు వమ్మువుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. గ్రామాల్లో తాగు, సాగు, విద్యుత్ అంతర్గత రహదారుల, ఫీల్డ్ రోడ్లు లాంటి పలు మౌలిక సౌకర్యాల కొరకుపలు మార్లు సభ దృష్టకి తెచ్చినా ప్రయోజనం లేకుండా పోయిందని సభ్యులు దిగోల దుర్గయ్య, నాయకుని రవి తదతర సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నీటి పారుదల, రోడ్లు భవనాలు, ఉద్యానవన, అటవీ, రవాణా తదితర శాఖల అధికారులు తమ 5 సంవత్సరాల పదవి కాలంలో నిర్వహించిన ఏ మండల సభకు హాజరు కాలేదని, అధికారులు లేని సమావేశాలతో ఎవరికి ప్రయోజనం అని వారు ప్రశ్నించారు.

**-ఉమ్మడి పుల్కల్ మండలానికి 4.93 కోట్లు...**

ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి 4.83 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు పంచాయితీ రాజ్ ఏఈ శశికుమార్ తెలిపారు. పుల్కల్ మండలానికి 2.40 కోట్లు, చౌటకూరు మండలానికి 2.53.27 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. మండల సభలో ఏఈ శశికుమార్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయల కొరకు పుల్కల్ మండలానికి 80.70 లక్షలు, చౌటకూరు మండలానికి 47025లక్షల రూపాయలు మంజూరు అయినట్లు వివరించారు. మండలాల్లోని దాదాపుగా అన్ని గ్రామాల్లో సిమెంట్ రోడ్లు పనులు పూర్తయినట్లు, పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షులు గాజుల వీరేందర్, ఎంపిడిఓ ఆనంద మేరి, కార్యాలయ పర్యవేక్షకుడు శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ లక్ష్మీ ప్రసాద్, ఏంఈఓ దండు అంజయ్య, ఏఈఓ చైతన్య, ఈజీఎస్ ఏపిఓ సంతోష్, ఐకెపి ఏపిఎం శివలక్ష్మి పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**గజ్వేల్, మే 27 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో 1996-97 విద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యాభ్యాసం చేసి 27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆదివారం గౌరారంలోని హిల్స్ సెవెన్ రిసార్ట్‌లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గత జ్ఞాపకాలను నెమరేసుకోవడంతో పాటు ప్రస్తుతం వారి జీవన స్థితిగతులను ఒకరికొకరు పంచుకున్నారు. అనంతరం వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే పూర్వ విద్యార్థినీ విద్యార్థులు కోలాటం, వివిధ కార్యక్రమాలను నిర్వహించుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు కొండల్‌రెడ్డి, రామచంద్రరావు, ఉపాధ్యాయులు ధర్మపురి లక్ష్మణస్వామి, శంకర్, రామ్‌రెడ్డి, కేశవరెడ్డి, కాశీనాథ్, జైపాల్‌రెడ్డి, మామిడి లక్ష్మినర్సయ్యగౌడ్, రఘుపతితో పాటు పూర్వ విద్యార్థులు రమాదేవి, దేవకల, శ్రీదేవి, నాగలక్ష్మి, సంతోషి, భారతి, సుప్రియ, శోభ, జ్యోతిరెడ్డి, సంతోషి, వనజ, వరలక్ష్మి, అరుణ, అనిత, సుజాత, రాచకొండ రమేష్, చిత్ర ఆర్ట్స్ నర్సింలు, మహిపాల్‌రెడ్డి, గోపిశెట్టి అశోక్‌కుమార్, వెంకటేష్‌చారి, ప్రొద్దుటూరి భాస్కర్, బాలకిషన్, నర్సింలు, మల్లేశం, శ్రీనివాస్, నవీన్, పోచాగౌడ్, గుండు చంద్రశేఖర్, మల్లేశం, నరేందర్, పోచాగౌడ్, సంతోష్, భాస్కర్, రవిశంకర్, కృష్ణారావు, వివేక్, యాసిన్, దువ్వల ఎల్లేశ్, పొట్టి నర్సింలు, ప్రదీప్, సర్దార్, వాహిద్, ప్రొద్దుటూరి రాజు, రఫియొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## డీలర్లు అన్ని రకాల లైసెన్స్‌లు కలిగి ఉండాలి

**కొండపాక, మే 27, ప్రభాతవార్త :** విత్తనాలు ఎరువుల దుకాణ డీలర్లు తప్పని సరిగా అన్ని రకాల లైసెన్స్‌లు కలిగి ఉండాలని త్రి టౌన్ సిఐ విద్యాసాగర్ అన్నారు. సోమవారం దుద్దెడలోని ఎరువుల దుకాణాలను పోలీస్ టాస్క్‌పోర్స్ బృందంతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డీలర్లు నకిలి విత్తనాలను అమ్మకూడదని హెచ్చరించారు. ప్రతి దానికి లైసెన్స్‌లు కలిగి ఉండాలని, బిల్ బుక్కులు మెయింటన్ చేయాలని సూచించారు. నకిలి విత్తనాలుఅమ్మిన వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అయన వెంట ఎస్సై విజయ భాస్కర్, ఎఓ ప్రియదర్శిని తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు

### -సోమన్నగారి రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి

**కొల్చారం, మే27 ప్రభాతవార్త:** రైతులు ఆత్మస్థైర్యం కోల్పోవద్దు.. కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమన్నగారి లక్ష్మీ రవీందర్‌రెడ్డి, పైతర మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డిలు అన్నారు. కొల్చారం మండలం పైతర గ్రామంలో ప్రమాదవశాత్తు వరి ధాన్యం బస్తాలు దగ్ధమైన ఘటన విధితమే ఘటన స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రెడ్డిలు చేరుకొని దగ్ధమైన వరి ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం బాధిత రైతులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అనంతరం రవీందర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిలు స్థానిక రైతులతో కలిసి రంగంపేట సొసైటీకి వెళ్లి చైర్మన్ అరిగె రమేష్ కుమార్‌తో మాట్లాడారు. ధాన్యాన్ని త్వరగా తూకం వేసి లారీలను పంపి రైస్‌మిల్లులకు తరలించాలని సూచించారు.

## అక్రమార్కుల నుండి ప్రాణహాని ఉంది...రక్షణ కల్పించండి

### -ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసిన విలేకరులు

**హుస్నాబాద్,మే27,ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో పలు చెరువులు, కుంటలు,గుట్టల నుండి ఇసుక,నల్లమట్టి,మట్టిని అక్రమంగా తరలించే వారితో కొంత మంది విలేకరులకు ప్రాణహాని ఉందని ఆర్‌డివోకు విలేకరులు ఫిర్యాదు చేసిన సంఘటర హుస్నాబాద్‌లో జరిగింది.వివరాల్లోకి వెళ్తే గత కొద్ది రోజులుగా ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా హుస్నాబాద్‌కు చెందిన దాదాపు 70 నుండి 90 ట్రాక్టర్‌ల యాజమాన్యం, డ్రైవర్లు, యూనియన్ సభ్యులుగా ఏర్పడి జెసిబిల సహాయంతో ప్రజా ధనం దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండి కొడుతున్నారని వార్త సేకరణ కోసం వెళ్లి వార్తలు ప్రచురించే విలేకరులను చంపుతామని బెదిరింపులకు తిగుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వార్త సేకరణకు వెళ్లిన ఇద్దరు విలేకరుల సెల్ నంబర్లు తీసుకున్న ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఒకరికి 1వెయ్యితో పాటు మరో వ్యక్తికి తెలయకుండానే రూ 4వేలు ఫోన్‌పేలో డబ్బులు పంపిచి సరిగ్గా నాలుగైదు రోజులు ఆగి తమను ఇరికించాలనే ఉద్దేశంతో హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఫిర్యాదు విచారణ జరగక మునుపే ఇచ్చిన ఫిర్యాదును సామాజిక మాధ్యమాలలో పెట్టి తమ పరువును బజారుకు ఈడ్చారన్నారు.తమ పరువు తీయడంతో పాటు తమను చంపుతామని బెదిరింపులకు దిగుతున్న అక్రమార్కుల నుండి తమకు రక్షణ కల్పించాలని ఇదివరకే హుస్నాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు.ఆర్డీవో ఈ విషయంలో చొరవ తీసుకుని తమను భయభ్రాంతులకు గురి చేస్తున్న మాఫీయా నుండి తమకు రక్షణ కల్పించడంతో పాటు ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని విన్నవించారు.అనంతరం హుస్నాబాద్ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కొండల్‌రావుకు సైతం ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న ట్రాక్టర్లు,జెసిబిలకు సంబందించిన ఫిట్‌నెస్,రిజిస్ట్రేషన్లు,ఇన్సూరెన్స్‌తో పాటు వాహనాలు నడిపే డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్‌లు ,రోడ్ ట్యాక్స్ క్లియరెన్స్ లాంటి సరైన పత్రాలు లేవని వాటిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేసిన ఫిర్యాదు ప్రతులను ప్రభాతవార్తకు అందజేశారు.ఫిర్యాదు చేసిన విలేకరులకు ఇక నుండి ఎలాంటి ప్రమాదం జరిగినా జెసిబి,ట్రాక్టర్‌ల యాజమాన్యం,డ్రైవర్లపైన చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో కోరారు.

## విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

**చేర్యాల,మే27,ప్రభాతవార్త**

విద్యుత్‌ఘాతంతో పాడి ఆవు మృతి చెందిన సంఘటన కడవేర్గు గ్రామంలో చోటుచేసుకుంది.చేర్యాల మండలం కడవేర్గు గ్రామం జంగ లావణ్యకు చెందిన పాడి ఆవు తమ వ్యవసాయ బావి వద్ద ఆదివారం సాయంత్రం మేత మేస్తున్న క్రమంలో విద్యుత్‌ఘాతానికి గురై మృతిచెందిందని దాని విలువ సుమారు రూ.1లక్ష ఉంటుందని తెలిపారు.రెక్కాడితే కాని డొక్కాడిని నిరుపేద కుటుంబానికి చెందిన వారని ప్రభుత్వం వారికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని పలువురు రైతులు కోరారు.

## జెసిబి , 5ట్రాక్టర్లు సీజ్

**చిన్నశంకరంపేట,మే26,ప్రభాతవార్త:** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మట్టిని తరలిస్తే కటిన చర్యలు తప్పవని చిన్నశంకరంపేట ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. సోమవారం మండల పరిధి కుమ్మరిపల్లికి చెందిన శేక్‌రెడ్డి పోలానికి ఖాజాపూర్ చెరువులోని మట్టిని తరలిస్తుండగా సంకాపూర్‌కు చెందిన షాబుద్దిన్ జేసిబి, ఖాజాపూర్‌కు చెందిన 5ట్రాక్టర్లను సీజ్ చేసి ఠాణాకు తరలించినట్లు ఆయన తెలిపారు.

## రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమం

### -మండల వ్యవసాయ అధకారి ఝాన్సీ

**వెల్దుర్తి, మే27 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం రైతులకు విత్తనాల కొనుగోలుపై మండల వ్యవసాయ అధకారి ఝాన్సీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు నాణ్యమైన విత్తనాల కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజ్‌ల కళ్యాణోత్సవం

**కొండపాక, మే 27, ప్రభాతవార్త**

బందారం గ్రామంలో ముద్దిరాజ్ సంఘం అధ్వర్యంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం ముద్దిరాజ్‌లు పెద్దమ్మ పెద్దిరాజులకు ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముద్దిరాజ్ కుల పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్టిక్కరింగ్ ఆటోల్లో ప్రయాణం సురక్షితం

### -జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి

**సంగారెడ్డి టౌన్, మే 27, ప్రభాతవార్త:** ప్రయాణీకుల సురక్షిత ప్రయాణంతో పాటు మహిళల భద్రతకు పెద్దపీట వేసేందుకు మై ఆటో ఈస్ సేఫ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా ఎస్‌పి సిహెచ్ రూపేష్ చెన్నూరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని కొత్తబస్టాండ్ వద్ద ఆటోలకు మై ఆటో ఈస్ సేఫ్ స్టిక్కరింగ్ చేసి జండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి రూనేష్ చెన్నూరి మాట్లాడుతూ జిల్లాలోని సంగారెడ్డి, పటాన్‌చెరు, నారాయణఖేడ్, జహీరాబాద్ సబ్ డివిజన్‌లో 2వేల వరకు ఆటోలు ప్రయాణీకులను తరలిస్తున్నాయన్నారు. ప్రతి ఆటోలో ప్రయాణీకులకు కానవచ్చేలా మై ఆటో ఈస్ సేఫ్ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందని, స్టిక్కరింగ్ చేసిన ఆటోలో ప్రయాణించే ప్రయాణీకులకు ఆటో డ్రైవర్‌తో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం అయినా డ్రైవర్ సీటు వెనుకాల గల క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసిన వెంటనే ఆటో డ్రైవర్ పూర్తి వివారలు ఫోన్ డిస్‌ప్లేలో కానవస్తాయని, స్క్రీన్ షాట్ తీసుకుని డిస్‌ప్లే పైన కనిపించే ఆప్షన్‌లలో మీకు తలెత్తిన సమస్య గురించి అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేస్తే మీ ఫిర్యాదు నేరుగా సంగారెడ్డిలోని జిల్లా పోలీసు కార్యాలయం నందు కంట్రోల్ రూంకు చేరుతుందని, కంట్రోల్ రూం నుంచి సంబంధిత పోలీసు ఠాణాకు చేరవేసి ప్రయాణీకుల సమస్యలను పరిష్కరిస్తారన్నారు. ప్రయాణీకుల కొరకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్‌పి రూపేష్ చెన్నూరి సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ సంజీవరావు, సంగారెడ్డి డిఎస్‌పి రవీందంరెడ్డి, సంగారెడ్డి, పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్‌లు సుమన్, శ్రావణ్, సంగారెడ్డి పట్టణ ఇన్స్‌పెక్టర్ యన్ భాస్కర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్కాల నిషేధం అభినందనీయం

### -యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేశబోయిని నర్సింలు

**గజ్వేల్ టౌన్, మే 27 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గుట్కా తయారీ, విక్రయాలను పూర్తిగా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని యువజన సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డ్రగ్స్ సరఫరా చేస్తున్న వారిపై, విక్రయిస్తున్న వారిపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రాష్ట్రంలో యువత మాదక ద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ వంటి వాటికి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. యువతపై అలాంటి ప్రభావం పడకూడదనే ఈ కీలక నిర్ణయం పకడ్బందీగా అమలుపర్చాల్సిన అవసరం ఉందన్నారు. తెలిసీతెలియక వీటి భారిన పడిన వారికి రియాడిక్షన్ కౌన్సిలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

## బొడ్మట్‌పల్లిలో ఘనంగా జాతర బండ్ల ఉరేగింపు

**టేక్మాల్, మే 27 ప్రభాతవార్త:** టేక్మాల్ మండల పరిధిలోని బొడ్మట్‌పల్లి శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం జాతరబండ్లను ఘనంగా ఉరేగించారు. బ్రహ్మోత్సవాల్లోన భాగంగా వీరభద్రాలయంలో ప్రత్యేక పూజలతో భక్తులు భక్తితో ఓం నమోశివాయ.. హర హర అంటూ శివనామా స్మరణలు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చన అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో గ్రామస్తులంతా ఐక్యమత్యంతో అందరు కలిసి కట్టుగా కులానికి ఏ బండి చోప్పున అందంగా బండ్లను ముస్తాబు చేసి జాతరలో ఆట పాటలతో గుట్ట చుట్టు బండ్లను ఉరేగించారు. ఏలాంటి అవంఛనీయ సంఘటన చోటు చేసుకొకుండా టేక్మాల్ ఎస్ఐ మురళి తన సిబ్బంది బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇందులో ఆలయ కమిటీ చైర్మెన్ బస్వరాజ్ పాటిల్, గ్రామ నాయకులు ఉన్నారు.

# కేతకి ఆలయంలో భక్తుల సందడి

**ఝరాసంగం, మే 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవితో కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయాన్ని భక్తులు దర్శించుకున్నారు. సోమవారం పరవశివుడికి ఇష్టమైన రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తమ కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకుని అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారికి అభిషేకం, అన్న పూజ, ఆకుల పూజ, కుంకుమార్చన, కోడె పూజ కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో ఆలయ అర్చకుఉ వేద మంత్రాలు వల్లిస్తుండగా నిర్వహించారు.

# గైరాన్‌తండా రోడ్డును బాగు చేయండి

**సిర్గాపూర్, మే 27, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గౌరాన్ తండాకు వెళ్లే బిటి రోడ్డు మరమ్మత్తులకు నోచుకోలేకపోతుంటంతో ఆటుగా ప్రయాణించే ప్రయాణీకులు నిత్యం పాట్లు పడుతున్నారు. మండల కేంద్రమైన సిర్గాపూర్ నుంచి గైరాన్ తండా మీదుగా చాప్ట గ్రామం వరకు గల 6 కిలో మాటర్ల రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో రోడ్డుపై ప్రయాణం సర్కర్ ఫీట్లును తలపిస్తోందని ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యత లేకపోవడంతోనే అనతి కాలంలోనే రోడ్డు పాడయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి రోడ్డుకు మరమ్మత్తు పనులు చేయించాలని ప్రజలు వినతి చేస్తున్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ముందు దళితుల ధర్నా

**చౌటకూరు, మే 27, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరులో దళితులు శ్మశాన వాటికకు స్థలం కేటాయించాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. దళితులకు ప్రత్యేకంగా గ్రామ దిగువ భాగంలో శ్మశాన వాటిక స్థలం ఉండగా ఆ స్థలంలో సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా శ్మాశాన వాటిక స్థలం కానరాకుండా పోయిందని దళితులు విచారం వ్యక్తం చేశారు. స్మశాన వాటిక కొరకు స్థలం చూపంచాలని పుల మార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. దలితులకు ప్రత్యేకంగా శాశ్వతంగా స్మశానవాటికకు స్థలం కేటాయించాలని దళితులు డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జోగిపేట సిఐ అనిల్‌కుమార్ గౌడ్, పుల్కల్ ఎస్ఐ కె శ్రీకాంత్‌తో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని ఆందోళన కారులకు నచ్చచెప్పారు. స్థలం విషయమై తహసీల్దార్ ఈశ్వర్‌రాని అందోలు-జోగిపేట ఆర్‌డిఓ పాండుతో ఫోన్‌లో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నదని, కోడ్ మగిసాక స్మశాన వాటిక విషయమై పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామి చేసినట్లు తహసీల్దార్ ఆందోళన కారులకు సూచించారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలను జయప్రదం చేయాలి

-టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిబాబా



సమావేశంలో ప్రసంగిస్తున్న సాయిబాబా

**ముషీరాబాద్, మే 27, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఎన్టీ రామారావు 101వ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి. సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 8.30 నిమిషాలకు ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి బాలకృష్ణతో పాటు ఎన్టీఆర్ కుటుంబసభ్యులు, తెలుగుదేశం జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరై నివాళులర్పిస్తారని, అదే విధంగా 10.30 నిమిషాలకు నగర కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేస్తామని తెలిపారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అన్ని నియోజకవర్గాలలో, డివిజన్‌లలో ఎన్టీఆర్‌కు నివాళులర్పించి, సేవా కార్యాక్రమాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. సాయంత్రం 5 గంటలకు ఎన్టీఆర్ అభిమాన సంఘం, సికింద్రాబాద్ ఆధ్వర్యంలో సీతాఫల్‌మండి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంగీత విభావరి కార్యక్రమం నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి నందమూరి రామకృష్ణ ముఖ్య అతిధిగా హాజరవుతారని తెలిపారు. తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఎన్టీఆర్ జయంతోత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, పరశురాం, ఎస్.ప్రకాష్, భానుప్రకాష్, కి రణ్, రాజు, సత్యనారాయణ, వై.ఎల్.నర్సింహాగౌడ్, శర్మ పాల్గొన్నారు.

## నేడు జాబ్‌మేళా

**ముషీరాబాద్, మే 27, ప్రభాతవార్త:** అరైజ్ ఫౌండేషన్, విరజానంద విజ్ఞాన కేంద్ర, ఆర్యసమాజ్ కవాడిగూడ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటల నుండి కవాడిగూడలోని విరజానంద వైదిక్ విద్యాలయం పాఠశాల ప్రాంగణంలో ఈ జాబ్ మేళా నిర్వహించటం జరుగుతోందని, ఈ జాబ్ మేళాలో ప్రముఖ సంస్థలు పాల్గొని అర్హులైన వారికి ఇంటర్వ్యూ తదనంతరం ఉద్యోగం కల్పిస్తారని పేర్కొన్నారు. ఎస్ఎస్‌సీ, ఇంటర్, డిగ్రీ, బీటెక్ పూర్తి చేసి, ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న వారు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చునని సూచించారు. వివరాలకు ఫోన్ నెంబర్లు 7386540742, 9030206752, 9441184503 కు కాల్ చేయాలని సూచించారు.

## వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : దీపిక



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న మ్యాన్‌హోల్‌స్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ కొంతం దీపిక

**కంటోన్మెంట్, మే 27 ప్రభాతవార్త:**
రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వరదనీరు సాఫీగా పోయేందుకు స్ట్రాం వాటర్ డ్రైన్ పూడికతీత పనులను వేగవంతం చేయాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక సూచించారు. సోమవారం సికింద్రాబాద్ స్టేషన్ సమీపంలోని రెజిమెంటల్ బజార్ గురుద్వార టెంపుల్, మనోహర్ థియేటర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఓపెన్ నాలాలు, మురుగునీటి పైప్‌లైన్‌లను ఆమె పర్యవేక్షించారు. నాలాల్లో కూడుకుపోయిన మట్టిని వెంటనే తొలగించి వరదనీరు, మురుగునీరు సాఫీగా పోయేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లోని మురుగునీరు మ్యాన్‌హోల్స్ వద్ద విరిగిపోయిన కవర్లను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలన్నారు. వర్షాకాలంలో సమస్యలు ఉత్పన్నం కాకుండా తగు చర్యలు తీసుకునేందుకు ఎమర్జెన్సీ టీమ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఏఈ రవిందర్, ఇన్‌స్పెక్టర్ హరి, మన్సూర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.


## దళితబంధు వాహనాలు అమ్మిన వారితో పాటు కొనుగోలు చేసిన నిందితులు అరెస్ట్..

-నాలుగు వాహనాలు స్వాధీనం..

**జీడిమెట్ల, మే 27, ప్రభాతవార్త**
దళితబంధు ద్వారా లబ్ధి పొందిన వాహనాలను లీజ్‌కు తీసుకుని విక్రయించిన ఓ ఘరాన మోసగాళ్లను సూరారం పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద ఉన్న 4 వాహనాలను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. సూరారం పోలీసు స్టేషన్‌లో ఏసీపీ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. మేడ్చల్ జిల్లా సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘరానా మోసం జరిగిందని, దళిత బంధు ద్వారా లబ్ధీ పొందిన వాహనాలను లీజ్‌కు తీసుకుని వాటిని ఆ యజమానులకు తెలియకుండా అమ్మిన వ్యక్తి వద్ద నుండి వాహనాలను స్వాధీనం చేసుకుని అరెస్టు చేశామన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వం ఇచ్చిన దళితబంధు ద్వారా కొన్న గూడ్స్ కమర్షియల్ వెహికల్‌లని దూలపల్లి గ్రామానికి చెందిన కనిగిరి శ్యామ్ నెలకు రూ.13000 చొప్పన కిరాయికి తీసుకున్నాడు. 6 నెలలు కిరాయి చెల్లించి తరువాత మొబైల్ స్విచ్ ఆఫ్ చేసిన కనిగిరి శ్యామ్ ఆచూకి లభించక, అద్దె రాకపోవడంతో పసునోళ్ళ భిక్షపతి సూరారం పోలీసులను ఆశ్రయించారు. బాధితుడు బిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని పోలీసులు సదరు వాహనాన్ని గుర్తించి స్వాధీనం చేసుకొని నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారించగా మరో ముగ్గురు వెహికల్‌ను కూడా అద్దెకు తీసుకుని అమ్మినట్లు విచారణలో తెలిపాడు. కిరాయికి తీసుకున్న 4 వెహికల్స్‌ను తక్కువధరకు 10.40 లక్షలకు అమ్ముకున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు శ్యామ్‌తో పాటు వాహనాలను కొన్న మహమ్మద్ అసిఫ్, నయిం, ఫర్వేజ్ ఖాన్, బండారి బాలయ్యలను అరెస్ట్ చేశారు.

## గుండె నొప్పితో హెడ్ కానిస్టేబుల్ మృతి..

-నివాళులర్పించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



కానిస్టేబుల్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**కెపిహెచ్‌బి కాలనీ, మే 27, ప్రభాతవార్త**
వనపర్తి పట్టణం మూడో వార్డుకు చెందిన ఆనంద్ సాగర్ అనే హెడ్ కానిస్టేబుల్ వనపర్తి ఎస్పీ కార్యాలయంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఆయన తన వ్యవసాయ క్షేత్రంలో పనులు చేస్తుండగా ఆకస్మికంగా గుండె నొప్పి రావడంతో మృతి చెందారు. వనపర్తి పట్టణాధ్యక్షుడు చీర్ల చందర్ ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి భరోసాగా ఉంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్పొరేషన్ కార్యాలయాన్ని పరిశీలించిన మేయర్

**నార్సింగి, మే 27 ప్రభాతవార్త :**
బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ కార్యాలయం నూతన భవనంను సోమవారం మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, కమీషనర్ శరత్‌చంద్ర, కార్పోరేటర్లు సందర్శించారు. నూతన కార్యాలయంలో అన్ని హంగులు పూర్తయ్యాయని, అతి త్వరలోనే ఈ భవనంను ప్రారంభించుకొని పాలన ఇక్కడి నుంచే చేయడం జరుగుతుందని మేయర్, డిప్యూటీ మేయర్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పతకాలను ప్రతీ పేద వాడికి చేర్చేందుకు ప్రత్యేక శ్రద్ధ వహిస్తామన్నారు. అర్హులందరికి రేషన్ కార్డులు, పించన్లు, ఆరు గ్యారెంటీలు అందేలా కృషి చేస్తామని వివరించారు. కార్పోరేషన్‌లో ఎక్కడ సమస్య వచ్చినా వెంటనే స్థానిక కార్పోరేటర్‌కు తెలియజేయాలని, వీలైనంత త్వరగా ఆ సమస్యను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. కార్పోరేషన్ నిధులతో పాటు జెనరల్ నిధులను పెద్ద ఎత్తున తీసుకు వచ్చి బండ్లగూడ కార్పోరేషన్‌ను రంగారెడ్డి జిల్లాలోనే ఆదర్శంగా నిలబెడుతామన్నారు. మౌళిక వసతుల కల్పన, సమస్యల శాశ్వత పరిష్కారం వంటి అంశాలపై ప్రత్యేక ప్రణాలికలు రూపొందిస్తున్నామని త్వరలోనే "ప్రజా పాలన" రుచి చూపిస్తామని మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డిలు స్పష్టం చేశారు. కార్పోరేటర్లందరి సమిష్టి నిర్ణయాల మేరకే అభివృద్ధి పనులు జరుగుతాయని, సమస్యల పరిష్కారమే ఎజెండాగా ముందుకెళ్తామని, కుల,మత,పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు బొర్ర అనితా వెంకటేష్ ముదిరాజ్, నిఖిలారెడ్డి, అస్లాం, రవీందర్‌రెడ్డి, ప్రశాంత్ నాయక్ నాయకులు మద్దెల ప్రేమ్‌గౌడ్, రాజిరెడ్డి, గోపాల్ ముదిరాజ్, సంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ నూతన భవనంను పరిశీలిస్తున్న మేయర్ లతా ప్రేమ్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి తదితరులు.

## అసెంబ్లీ స్పీకర్‌ను గడ్డం ప్రసాద్‌ను కలిసిన శ్రీగణేష్

**కంటోన్మెంట్, మే 27 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్ధిగా పోటీ చేసిన ఎన్.శ్రీగణేష్ సోమవారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

## శ్రీవారి సేవలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్



చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, మే 27 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జవార్షిక బ్రహ్మోత్సవాల్లో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి సేవలో కొంతసేపు తరించారు. ఎమ్మెల్యే వెంట ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా సెల్ ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, బిఆర్ఎస్ సీనియర్ నేతలు ముదిగొండ మురళీ, జనార్దన్, మాదేశి రాజేందర్, జ్ఞానేశ్వర్‌గౌడ్, బలవంత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం వేదపండితులు స్వామివారి తీర్థప్రసాదాలను అందించారు.

## రోడ్డు స్థలాన్ని ఆక్రమించినవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**కొంపల్లి, మే 27, ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో 10 వార్డు విజయ్ సింహ లేఅవుట్‌లో రోడ్డును అక్రమంగా సుమారు 500 గజాల స్థలాన్ని కబ్జా చేసినటువంటి స్థలంలో గత కొద్ది సంవత్సరాలుగా నివాసం ఏర్పాటు చేసుకొని, ఆ యొక్క స్థలంలో హోటల్ ను నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్‌కి సోమవారం కొంపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు బైరి ప్రశాంత్‌గౌడ్ వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ అధికారులు సదరు వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని రోడ్డు ప్రభుత్వ స్థలాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గోపాల్‌రెడ్డి, పూర్ణచందర్‌రావు, ప్రభాకర్‌గుప్తాలు పాల్గొన్నారు.

## ఇఎస్ఐసి-ఇపిఎఫ్‌వోపై అవగాహన



కార్మికులకు అవగాహన కల్పిస్తున్న ప్రతినిధులు


**హైదరాబాద్, మే 27, ప్రభాతవార్త:**
ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఈఎస్ఐసి) ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ (ఈపిఎఫ్‌వో)లు సంయుక్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మల్లాపూర్‌లోని బంకాబయో సంస్థలో సోమవారం నిర్వహించిన ఈకార్యక్రమానికి ఈఎస్ఐసి తార్నాక బ్రాంచి మేనేజర్ వంద, ఈపిఎఫ్‌వో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ వినోభ లు ముఖ్యఅతిధులుగా హాజరై ఉద్యోగులకు వాటిని ప్రాధాన్యతను వివరించారు. ఈసందర్బంగాని ర్వాహకులు సాయిగణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈఎస్ఐసి ,పిఫ్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ,కార్మికుల సంక్షేమానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్ అక్షిలేష్ త్రిపాఠి, జిఎం శశిధర్‌రాజు, షేక్‌జాఫర్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సభ

**చిక్కడపల్లి, మే 27 ప్రభాతవార్త :**
స్వతంత్రభారత దేశానికి తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ అని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి డాక్టర్ ఎస్తేర్ రాణి అన్నారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సభ సోమవారం జవహర్‌నగర్‌లో కాంగ్రెస్‌పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఆకెళ్ళ వరుణ్ రాహుల్ ఆధ్వర్యంలో జరిగింది. ముందుగా పండిట్ జవహర్ లాల్‌నెహ్రూచిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం డాక్టర్ ఎస్తేర్‌రాణి మాట్లాడారు ఆధునిక భారత రూపశిల్పి, ప్రజాస్వామ్య రథసారథిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. చాచానెహ్రూగా పేరు ప్రఖ్యాతలను సంపాదించిన నెహ్రూ ప్రపంచశాంతి సంధాత, నిస్వార్థ ప్రజాసేవకుడిగా పేరును సంపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ క్రిస్టియన్ సెల్ కోఆర్డినేటర్ గండి శ్రావణ్, నవీన్ కుమార్, మారియా అలెక్స్ తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ సీనియర్ నేత ప్రవీణ్ పటేల్ మృతి

-పాడె మోసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్



బిఆర్ఎస్ నాయకుడు ప్రవీణ్ పటేల్ అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్ మే 27 ప్రభాతవార్త**
అంబర్‌పేట నియోజకవర్గంలో సీనియర్ నాయకుడు ప్రవీణ్ పటేల్ మృతిచెందారు. ఈ సందర్బంగా సోమవారం ఆయన అంత్యక్రియలు జరిగాయి. ఈ అంత్యక్రియల్లో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పాల్గొని పాడెమోశారు. అంతకు ముందు ఆయన భౌతికకాయంపై పుష్పమాలను వేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఈ సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. బిఆర్ఎస్ పార్టీకి ప్రవీణ్ పటేల్ అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

## భారత్-జపాన్ దేశ ప్రజల మధ్య సాంస్కృతిక మైత్రి

**చిక్కడపల్లి, మే 27 ప్రభాతవార్త:** భారత్, జపాన్ దేశాల ప్రజల మధ్య సాంస్కృతిక మైత్రికి, స్నేహ సంబంధాలను పెంపొందించేందుకు ఆరు దశాబ్దాలుగా వైజ్‌మెన్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ కృషి చేయడం అభినందనీయమి రాష్ట్ర ఖజానా శాఖ ఉపసంచాలకులు జి.వసుంధర అన్నారు. సోమవారం వైజ్‌మెన్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై జపాన్ దేశ వైజ్‌మెన్ సేవా సంస్థల ప్రతినిధి కుసాత్యుబురో యోషినోను సంస్థ అధ్యక్షురాలు నిష్టల సుధామాలతో కలిసి ఘనంగా సత్కరించి ప్రసంగించారు. అంతకుముందు సంస్థ అధ్యక్షురాలు నిష్టల సుధామాల స్వాగతం పలికారు. జి.వసుంధర మాట్లాడుతూ స్వచ్ఛంద సేవా సంస్థలు సమాజంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాలు చేపట్టినప్పుడే వాటికి గుర్తింపు లభిస్తుందన్నారు. కుసాత్యుబురో యోషినోను మాట్లాడుతూ భారతదేశ ప్రజల జీవన విధానం తన కెంతగానో నచ్చిందని, భిన్నసంస్కృతుల సమాహారం భారతదేశమని అన్నారు. భారత్-జపాన్ ప్రజల మధ్య స్నేహసంబంధాలను మరింతగా పెంపొందించేందుకు కృషి చేస్తానన్నారు. సభలో వైజ్‌మెన్ ఉద్యమ ప్రముఖులు వేమరాజు విజయకుమార్, రజిత్ ఆకుల, బి.వి.నారాయణరావు సమన్వయకర్తలుగా వ్యవహరించారు. వైఎంసిఎ ప్రతినిధులు డాక్టర్ వినయ్ స్వరూప్, ప్రిస్లీగయాస్, ఎస్.రామ్‌నాథ్, కె.చక్రపాణి, డాక్టర్ ఎం.కుసుమకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

-వేతన సవరణ సంఘం కమిషనర్ శివశంకర్



వేతన సవరణ సంఘం కమిషనర్ శివశంకర్‌కు వినతిపత్రాన్ని సమర్పించిన దృశ్యం

**చిక్కడపల్లి, మే 27ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి 45శాతం ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సిని ప్రకటించే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి సత్వర పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని వేతన సవరణ సంఘం కమిషనర్ శివశంకర్ అన్నారు. సోమవారం బహుజన టీచర్స్ ఫెడరేషన్ (బిటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.యాదగిరి నేతృత్వంలో రాష్ట్ర సంఘం పిఆర్‌సి కమిషనర్ శివశంకర్‌ను కలిసి సమస్యలతో కూడినవినతిపత్రాన్ని సమర్పించింది. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.యాదయ్య, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎన్.దామోదర్, రాష్ట్ర మీడియా కన్వీనర్ కె.శ్రీకాంత్, అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు కె.విజయకుమార్ తదితరలతో కూడిన ప్రతినిధి బృందం పిఆర్‌సి కమిషనర్‌ను కలిసింది. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్‌ను కొనసాగించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, మహిళా ఉద్యోగ, ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ లీవ్‌ను 2 సంవత్సరాలు వరకు పొడగించాలని, ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రత్యేక గృహ రుణాలు సబ్సిడీతో ఇవ్వాలని, గ్రామీణ ప్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రత్యేక రూరల్ అలవెన్సును ప్రకటించాలని, ఒంటరి పురుష ఉద్యోగ, ఉపాధ్యాయులకు చైల్డ్‌కేర్ లీవ్‌ను ఇవ్వాలని, ఎల్టీసీని పునరుద్దరించి, ఒక నెల జీతభత్యాలు ముందస్తుగానే ఇవ్వాలని, రిటైర్మెంట్ గ్రాట్యూటీని రూ.16లక్షల నుంచి రూ.26లక్షలకు పెంచాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్‌ను రూ.2లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాలని తదితర సమస్యలపై వినతి పత్రాన్ని సమర్పించారు.

## బీఆర్ఎస్ నేతను పరామర్శించిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

**కెపిహెచ్‌బి కాలనీ, మే 27, ప్రభాతవార్త**
శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్‌రెడ్డి సోదరుడు జె.మధుసూదన్ రెడ్డి ఆరోగ్యం బాగాలేనందున వివేకానందనగర్ కాలనీలోని మన హాస్పిటల్‌లో చికిత్స తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సోమవారం హాస్పిటల్‌కు వచ్చి పురంధరెడ్డితో, మధుసూదన్‌రెడ్డి కుమారులు జె.శ్రీనివాస్‌రెడ్డి, జె.భాస్కర్‌రెడ్డిని కలిసి వారికి ధైర్యంగా ఉండండి మీ నాన్న త్వరలోనే ఆరోగ్యంగా కోలుకుంటారని ఓదార్చారు. అనంతరం డాక్టర్లతో ఎమ్మెల్యే మాట్లాడారు. త్వరలోనే ఆయన కోలుకుంటారని కుటుంబ సభ్యులకు భరోసానిచ్చారు. మధుసూదన్‌రెడ్డిని ఎమ్మెల్యే కలిసి మీరు త్వరలోనే ఆరోగ్యంగా కోలుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రంగారావు, జి.భాస్కర రావు, కమిటీ సభ్యులు ఆర్ కార్తిక్ రావు, సూర్యనారాయణ, శ్రీధర్ ప్రసాద్, తాండవ కృష్ణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో చెత్తను స్వచ్ఛ ఆటోలో మాత్రమే వేయాలి : డిసి సమ్మయ్య

**బేగంపేట మే 27,ప్రభాతవార్త**
చెత్తను స్వచ్ఛ ఆటోలో మాత్రమే ఇవ్వాలని,బహిరంగ ప్రదేశాల్లో చెత్తను పడవేస్తే వారికి రూ 1000లు జరిమానా విధించనున్నట్లు జీహెచ్ఎంసీ బేగంపేట సర్కిల్ డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య సోమవారం బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శానిటేషన్ డీ ఈ శ్రీనివాస్,వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతో బస్తీలో కమ్యూనిటీ హాలు మొదలు కొని ప్రజలకు చెత్తపై ఆయన అవగాహన కల్పించారు.చెత్తను ఆటోలో మాత్రమే వేయాలని సూచించారు.బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడాన్ని నిషేదించామన్నారు. నాలాలు, బహిరంగ ప్రదేశాలు,ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఇలా ఎక్కడ బడితే అక్కడ చెత్త వేయకూడదని,ఆటో వారికి మాత్రమే చెత్తను అందించాలని బస్తీ వాసులకు అవగాహన కల్పించారు.ఈ విషయంలో ఇంటి యజమానులదే పూర్తి బాధ్యత అన్నారు. ఇళ్లను కిరాయికి ఇచ్చిన వారు తమ ఇండ్ల లో కిరాయికి వచ్చే వారికి ఈ విషయంలో పూర్తి అవగాహన కల్పించాలని ఆయన కోరారు.ఈసందర్భంగా పలువురు చెత్తను కవర్లలో కట్టి బయట వేసేందుకు తీసుకుని వెళ్తున్న ఐదు మందికి ఒక్కొక్కరికి రూ వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డీఈ శ్రీనివాస్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు నసీరుద్దీన్ (అడ్డూ), వాహెద్ సిబ్బంది తదితరులుఉన్నారు.




బేగంపేట ఓల్డ్‌కస్టమ్స్ బస్తీలో చెత్తపై అవగాహన కల్పిస్తున్న జీహెచ్ఎంసీ బేగంపేట సర్కిల్ డీసీ సమ్మయ్య

## జీహెచ్ఎంసి సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలి



అభివాదం చేస్తున్న ట్రేడ్ యూనియన్ నాయకులు

**హైదరాబాద్, మే 27 ప్రభాతవార్త :**
జీహెచ్ఎంసీ చెత్తను సేకరించి డంపింగ్ యార్డులను తరలించే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, డ్రైవర్లు ఇతర సిబ్బంది బదిలీలను వెంటనే నిలిపి వేసి యధావిధిగా కొనసాగించాలని పలు మున్సిపల్ ట్రేడ్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. చెత్తను సేకరించే బాద్యతను గత ప్రభుత్వం రాంకి సంస్థకు అప్పగించిందని దీని ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ ట్రేడ్ యూనియన్ జేఏసీ కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, ఐఎన్‌టియూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అదిల్ షరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, ఎఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వి.జైపాల్ రెడ్డి, టీటీయూసీ అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, టిజెఎస్ నాయకులు జహీరుద్దీన్, బాలనర్సింహ్మా, షరీఫ్ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ చెత్త తరలింపులో కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ డ్రైవర్లు, క్లీనర్లు ఇతర సిబ్బంది 1500ల వరకు ఉంటారని తెలిపారు. వారిలో ఇప్పటి వరకు 1000 మందిని పార్కులు వాటర్ వర్క్స్‌కు బదిలీ చేశారని తెలిపారు. రాంకీ సంస్థ చేసిన కుట్రలో భాగంగానే ఇది జరిగిందన్నారు. చెత్తను తరలించే డ్రైవర్లు, క్లీనర్లు ఇతర సిబ్బందిని యధావిధిగా కొనసాగించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని వారు హెచ్చరించారు. గత ప్రభుత్వం రాంకి సంస్థకు రెండు వేల కోట్ల రూపాయలను కెటాయించిందని దీని వల్లనే ఆ సంస్థ ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులను నానా ఇబ్బందులకు గురిచేస్తుందని ఆరోపించారు. చెత్తను తరలించే జీహెచ్ఎంసీ వాహనాల కండీషన్ సరిగాలేదని దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ వాహనాల రిపేరింగ్ భాధ్యతలను ఆర్టీసీకి అప్పగించాలని వారు కోరారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, డ్రైవర్లు, క్లీనర్ల సమస్యలను తెలియజేయనున్నట్లు వారు తెలిపారు.

## పేద, మధ్య తరగతి ప్రజలకు అనుగుణంగా రైలు ప్రయాణం కల్పించాలి

**సైఫాబాద్, మే 27 ప్రభాతవార్త:**
పేద, మధ్యతరగతి ప్రజలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ ప్రయాణ సౌకర్యం కల్పించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రైళ్ళలో పేద, మధ్య తరగతి ప్రజలు ప్రయాణం చేయాలంటే భయాందోళనలకు గురవుతున్నారు. సంపన్నవర్గాలకు, ఉన్నతాధికారులకు అనుగుణంగా ఉండే వందే భారత్, హైస్పీడ్ రైళ్ళు ప్రారంభించినంత మాత్రాన పేద, మధ్య తరగతి ప్రజలకు ఏలాంటి ఉపయోగం ఉండదు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు, బిజెపి నాయకులు వందే భారత్ రైళ్ళు, హైస్పీడ్ రైళ్ళు ప్రారంభించామని లోకసభ సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తున్నారే తప్పా పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా రైళ్ళను ప్రారంభించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. గతంలో ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ ఎక్‌ప్రెస్ రైళ్ళకు జనరల్ బోగిలు అధికంగా ఉండటంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో కొంత ఉపయోగకరంగా ఉండేది. అయితే ఆ రైళ్ళకు ఉన్న జనరల్ బోగిలను కొన్ని తొలగించడంతోను, మరికొన్ని ప్యాసింజర్ రైళ్ళను రద్దు చేయడం, వందే భారత్ రైళ్ళలో జనరల్ బోగిలు లేకపోవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వందే భారత్ రైళ్ళలో చార్జీలు సూపర్ ఫాస్ట్ రైళ్ళ కంటే మూడు రెట్లు అధికంగా ఉంటున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆ రైళ్ళలో ప్రయాణం చేయలేకపోతున్నారు. పండగలు, ఇతర కారణాల వల్ల రైల్వే శాఖ స్పెషల్ రైళ్ళ పేరిట అధికంగా చార్జీలు వసూలు చేస్తున్నదని ఆరోపించారు. ఇటీవల ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు పలు పాంతాల నుంచి ప్రయాణికులు వెళ్ళడానికి ఎంతో కష్టమైంది. వారి బాధలు వర్ణతీతంగా మారాయి. అతి కష్టం మీద ప్రయాణించవలసి వచ్చింది. కోట్ల రూపాయలు ఖర్చు చేసి రైల్వే స్టేషన్‌లు అభివృద్ధి చేస్తున్నామని, మంత్రులు, అధికారులు చెపుతున్నారని, ఆ అభివృద్ధి పనులు పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతగా ఉపయోగపడుతున్నాయో అర్థం కావడం లేదు.

నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తరువాత కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను, రైల్వేలో కొన్ని విభాగాలను ప్రైవేటు పరం చేసిందని, దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రయాణంపై భారం పడుతుందని, భావి తరాలు రైళ్ళులో ప్రయాణించాలంటే చాలా కష్టతరం అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వేలో ప్రైవేటికరణను అపాలని వారు డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రికి చేతనైతే ప్రైవేటికరణను ఎత్తి వేసి పేద, మధ్య తరగతి ప్రజలకు అనుగుణంగా కొత్త, కొత్త రైళ్లను ప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు.

## ట్రైన్‌లో చోరీ.. నిందితురాలికి రిమాండ్

**కంటోన్మెంట్, మే 27 ప్రభాతవార్త:** అనుమానస్పందంగా సంచరి స్తున్న ఓ మహిళను కాచిగూడ రైల్వేపోలీసులు అదుపులోకి ఆమే వద్దనుంచి రూ. 3లక్షల 92వేల విలువచేసే బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగుడేం జిల్లాకు చెందిన మల్ల య్య కుమారుడు ఉపేంద్ర (46) తన భార్యపుష్పతో పాటు శనివా రం రాత్రి పదిన్నరకు సికింద్రాబాద్ రావడం కోసం కాచిగూడ రైల్వేస్టేషన్‌లో సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్ (గుంటూరు నుంచి సికింద్రా బాద్) ఎస్ 6లో ఎక్కాడు. తన రెండు బ్యాగులను అక్కడే పెట్టి తోడుగా వచ్చిన తన పిల్లలను పంపించడం కోసం డోరు వద్దకు వచ్చారు. తిరిగి వెళ్ళే సరికి తన బ్యాగులు కనిపించలేదు. తన బ్యాగులోని 56 గ్రాముల బంగారు ఆభరణాలు ఉన్నాయి. ఆదివా రం ఉదయం పదింటికి కాచిగూడ రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. కాగా సోమవారం ఉదయం ఆరున్నరకు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో ఫ్లాట్‌ఫాం 1లో కామారెడ్డి జిల్లా బాన్సువాడ దుబ్బాకకు చెందిన పెండిల తిరుపతి భార్య పెండిల మంజుల (31) అనుమా నస్పదంగా తిరుగుతున్న మహిళను సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా బంగారు ఆభరణాలు దొంగిలిం చినట్లు అంగీకరించింది. వాటిని స్వాధీనం చేసుకుని పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

## సెల్‌పోన్లు లాక్కున్న రౌడిషీటర్‌తో పాటు మరో ఇద్దరు అరెస్టు

**తార్నాక, మే 27 ప్రభాతవార్త :**
రెండు వేర్వేరు సంఘటనలో నేరాలకు పాల్పడిన దుండగులను లాలాగూడ పోలీసులు అరెస్టు చేశారు. ఇందులో రౌడిషీటర్‌ను కూడా అరెస్టు చేశారు. ఈ కేసుకు సంభందించి వివరాలను సోమవారం లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో ఈస్ట్‌జోన్ డీసీపీ గిరిధర్ రావుల, ఏసీపీ జైపాల్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ రమేష్ గౌడ్ వెల్లడించారు. నార్త్ లాలాగూడలో జామియా మసీదు ప్రాంతానికి చెందిన రౌడి షీటర్ అసిఫ్ రెహ్మాన్ అలియాస్ టైగర్(31), వృతి రిత్యా ఆటోడ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇదిలా ఉం డగా తన ఇంటి సమీపంలో నివాసముండే తాడూరి కృష్ణ అనే వ్యక్తితో టైగర్‌కు పాత కక్షలు ఉన్నాయి. ఇది మనస్సులో ఉంచు కున్న అసిఫ్ రెహ్మాన్ ఈ నెల 24న కృష్ణపై కత్తితో దాడి చేశాడు. దీంతో ఆయనకు మెడపై గాయమైంది. దాఢి చేసిన అతను తన స్నేహితులైన మహ్మద్ సోహెల్ షేక్ చాంద్, (19), అలియాస్ సోహెల్, మరో బాలుడితో కలిసి రెండు ద్విచక్రవాహనాలపై పారిపోయారు. పారిపోయే క్రమంలో లాలాగూడలోని రైల్వే క్వార్టర్స్ ప్రాంతంలో ఎండి అఫ్రోజ్‌ను కత్తి చూపిస్తూ బెదిరించి అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్, రూ. 70 లను లాక్కొని పారిపో యారు. దీంతో బాధితుడు లాలాగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితులను పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. వారి నుంచి ఒక కత్తి, హోరో ప్యాషన్ బైక్, హోండా ఆక్టివా, సెల్ పోన్‌ను స్వాదీనం చేసుకున్నారు. నింది తులైన ఇద్దరిని రిమాండ్ కు తరలించారు. మరో బాల నేరస్తుడిని హోమ్‌కు తరలించారు. ఈ సమాశం లో ఎస్సైలు నాగరాజు యాదవ్, షాహిద్ పాషా తధితరులు పాల్గొన్నారు. ఈ కేసులో నిందుతులను చాకచక్యంగా అరెస్టు చేసిని పోలీస్ అధికారులకు రివార్డులు అందజేయనున్నట్లు డీసీపీ పేర్కొన్నారు.

## తాళాలు వేసిన ఇఎస్ఐ డిస్పెన్సరీలు, ఆసుపత్రులను వెంటనే తెరిపించాలి

**సైఫాబాద్, మే 27 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలోని ఇఎస్ఐ డిస్పెన్సరీలకు, ఆసుపత్రులకు ఇఎస్ఐ కార్పోరేషన్ అద్దెలు చెల్లించకపోవడంతో భవనాల యాజమాన్యాలు తాళాలు వేయడంతో లక్షలాది మంది ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇఎస్ఐ కార్పోరేషన్ రాష్ట్రంలోని 55 డిస్పెన్సరీలు, ఆసుపత్రులకు గత ఆరు నెలల నుంచి అద్దెలు చెల్లించకపోవడంతో భవనాల యాజమాన్యాలు వాటికి తాళాలు వేశాయని ఆయన ఆరోపించారు. కార్మికులు, అసంఘిటిత కార్మికులు, ఉద్యోగుల వేతనాల నుంచి వాటా డబ్బు, కంపెనీల యాజమాన్యాల వాటా నుంచి కొంత డబ్బు ఇఎస్ఐ కార్పోరేషన్‌కు చెల్లిస్తున్నారని ఆయన తెలిపారు. అయితే గత ఆరు నెలల నుంచి ఇఎస్ఐ కార్పోరేషన్ భవనాలకు అద్దెలు చెల్లించకపోవడం తాళాలు వేయడం జరిగిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

**IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE: MEDCHAL MALKAJGIRI DISTRICT: AT: KUSHAIGUDA**
**O.S No.239 OF 2024**

Between:

1. **P.V. Krishnan,** S/o. Late Sri P.V. AchuthaVariyar, aged about 63 Years, OccRetd employ, R/o. H.No.24-4-1A, Vimala Devi Nagar, Malkajgiri, Medchal-Malkajgiri District.
2. **P.V. Radha,** D/o. Late Sri P.V. AchuthaVariyar, aged about 62 years, Occ: Retd employ, R/o.H.No.24-3-1/1, Vimala Devi Nagar, Malkajgiri, Medchal-Malkajgiri District.
3. **P.V. Sathy,** D/o. Late Sri P.V. AchuthaVariyar, aged about 60 years, Occ: pvt employ, R/o.H.No.4B/402, Vishnu Nagar, Thane, Maharashtra.
4. **P.V. Yeshoda,** D/o. Late Sri P.V. AchuthaVariyar, aged about 55 years, Occ: employ, H.No.A-78, Lajpat Nagar, Ghaziabad, Uttar Pradesh.

**...Plaintiffs**

AND

**The Tahsildar,** Malkajgiri Mandal
**All Concerned. .... Defendants.**

You may take notice that the above O.S No. 239 of 2024 filed for declaration, that the Plaintiffs are the legal heirs of Late Podiyatu variyar Malathy W/o Sri P.V. AchuthaVariyar, and the above case is posted to **11-06-2024** for appearance. If any person have got objection for the same, they may appear before the Hon'ble Court in person or through an Advocate on **11-06-2024 at 10.30 am** to submit your version regarding the case, if you fail to attend on the said date, the Hon'ble Court may be decide the case on merits.

(By the Order of the Court)

**Sd/- KALPANA**
**Advocate**
Plot No.77, Vishnupuri Colony, Malkajgiri, 500047, **Cell: 9908441704.**

# కాలుష్య కాసారంగా మారుతున్న మాసాబ్ చెరువు.

## చెరువులో కలుస్తున్న డ్రైనేజీ- విచ్చలవిడిగా వ్యర్థాల చెత్త చెదారం...

### పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు దుర్వాసనకు ఇబ్బంది పడుతున్న ప్రజలు



చెరువులో పడేస్తున్న జంతువుల వ్యర్థాలు. చెత్త చెదారం.. దృశ్యం..

**తుర్కయంజాల్, మే 27 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి లోని మాసాబ్‌చెరువు మురికికూపంగా మారుతోంది. చెరువులో విచ్చలవిడిగా వ్యర్థాలను పడవేస్తూ తటాకం ఉనికిని దెబ్బతీస్తున్నారు. గత వర్షాకాలంలో భారీ వర్షాలతో చెరువు నిండి నిండుకుండలా స్వచ్ఛంగా ఉన చెరువులోకి తుర్కయంజాల్, కమ్మగూడ, రాగన్నగూడ, మన్నెగూడలనుండి వర్షాకాలం, ఎండాకాలం లేకుండా వివిధ కాలనీలనుండి వస్తున్న డ్రైనేజ్ అంతా చెరువులో నే కలుస్తోంది. ఇటువైపున బడంగ్‌పేట, గుర్రంగూడలనుండి కూడా కొన్ని గ్యాలన్ల డ్రైనేజీ, మురికి నీరంతా చెరువులోనే కలుస్తూ మరో హుస్సేన్‌సాగర్ ను తలపిస్తోంది. చెరువు కట్టపై ఉన్న మైసమ్మ ఆలయానికి నిత్యం వందల సంఖ్యలో భక్తులు వస్తూ తమ మొక్కులను తీర్చుకోవడానికి గొర్రెలు, మేకలు, కోళ్ల వంటి వాటిని బలి ఇస్తూ, వాటి వ్యర్థాలన్నంటినీ కూడా ఆ చెరువులోనే పడేస్తున్నారు. ఆలయం వెలుపల పడిన రక్తం ఇతరత్రా వాటిని నేరుగా ఓ పైపు ఏర్పాటు చేసి చెరువులోనే కలిసేలా ఏర్పాట్లు చేశారు. మాసబ్ చెరువు లో చాపలు పట్టేటప్పుడు వలలో పడిన చెత్త చెదారం చెరువులో పడవేస్తున్న జంతువుల వ్యర్థాలను ఒడ్డుకు పడేస్తున్నారు. కానీ అవి తీసి వేరే చోటకి తరలించడంలేదు. వాటిని అక్కడే పడేయడంతో విపరీతమైన దుర్వాసనతో రోడ్డుపై వెళ్లే వాహనదారులు, గుడికి వచ్చే భక్తులు ముక్కులు మూసుకోవాల్సి వస్తుందన్నారు.సుందరంగా కనిపిస్తున్న చెరువును చూసేందుకు వచ్చిన పర్యాటకులకు ముక్కు పుటాలు అదిరే విధంగా వాసన వస్తుండటంతో ఎక్కువ సేపు నిలబడలేకపోతున్నారు. అదే విధంగా మందురాయుళ్లతో పర్యాటకులకు ఇబ్బందిగా మారింది. ముఖ్యంగా చెరువు తూము దగ్గర పరిస్థితి మరీ అధ్వాన్నంగా తయారైంది. తూము దగ్గరకు వెళ్లేందుకు నేరుగా దారి ఉండటంతో మల మూత్ర విసర్జనలు చేస్తున్నారు. ఇటీవల తూము విప్పేందుకు వచ్చిన ఇరిగేషన్ అధికారులు లోనికి వెళ్లలేక ఇబ్బందిపడ్డారు. చెరువు దగ్గర పరిస్థితిని అరికట్టాలని, వ్యర్థాలను ఇక్కడ పడవేయకుండా మరో ప్రదేశంలో పడవేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : దండెం



సిఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్న దండెం రాజశేఖర్‌రెడ్డి

**మలక్‌పేట, మే 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలలో విజయం సాధిస్తుదని ధీమా వ్యక్తం చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి వారిని చైతన్యపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుకు నిధులు కేటాయిస్తాం : ఎమ్మెల్సీ మహమూద్ అలీ



ఎమ్మెల్సీ మహమూద్ అలీకి వినతి పత్రం సమర్పిస్తున్న కాలనీవాసులు

**మలక్‌పేట, మే 27 ప్రభాతవార్త :** సిసి కెమెరాల ఏర్పాటుకోసం ఎమ్మెల్సీ నిధులనుండి నిధులను కేటాయిస్తామని రాష్ట్ర మాజీ హోంశాఖా మంత్రి, ఎమ్మెల్యే మహమూద్ అలీ పేర్కొన్నారు. ఆదివారం బిఎన్‌రెడ్డి డివిజన్ గాయత్రి నగర్ ఫేజ్-2 కాలనీవాసులతో కలిసి కాలనీ సంఘం అధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో అజంపురలోని క్యాంపు కార్యాలయానికి విచ్చేసి మహమూద్ అలీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల అనంతరం సిసి కెమెరాల ఏర్పాటుకు నిధులు అందజేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ చిన్నారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశం, సభ్యులు సాయిరెడ్డి, శ్రీరాములు, శాంతి, శేఖర్‌రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సురాపూర్ తన్వికి ప్రతిభ పురస్కారం



తన్వికి పురస్కారం అందజేస్తున్న ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**వనస్థలిపురం, మే 27 ప్రభాతవార్త :** వనస్థలిపురంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్లో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆల్ ఈజ్ వెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్, మల్టీ టాలెంట్ అవార్డులను కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా విచ్చేసారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీకి చెందిన సురాపూర్ తన్వికి ఆయన చేతుల మీదుగా అవార్డును అందజేశారు. అనంతరం ఆయన ఉప్పల మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించి ఉత్సాహపరచడానికి ప్రతిభా పురస్కారాలు అందిస్తున్న ఫౌండేషన్‌ను అభినందించారు.

## తరుగును సహించే ప్రసక్తే లేదు : మాచన

**మలక్‌పేట, మే 27 ప్రభాతవార్త :** తరుగు పేరిట వడ్ల పరిమాణం తక్కువ చేసి తీసుకునే మిల్లర్లను ఉపేక్షించే ప్రసక్తే లేదని సదరు మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిటి మాచన రఘునందన్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఇబ్రహీంపట్నం పరిధిలోని పలు మిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ.. కొన్ని వడ్ల కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు తమను తరుగు పేరిట ఇబ్బంది పెడుతున్నారని ఫిర్యాదు చేశారని, ప్రతి బస్తాకు ఎంతో కొంత తరుగు తీసి స్వీకరిస్తున్నారని ఆయా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ఆధ్వర్యంలో నడుస్తున్న వడ్ల కొనుగోలు కేంద్రాల వారు వాపోతున్నారని వివరించారు.మిల్లులను తనిఖీచేసి ఎన్ని ట్రక్కుల వడ్లు దిగుమతయ్యాయి. ట్రక్ షీట్లు ఇచ్చారా అనే విషయాలపై ఆరా తీసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శనలు



ఉప్పల్ మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, మే 27 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం నర్తనకేళి ఆర్ట్స్ అకాడమీ వంగిపురం నవ్య భారతి గారి శిష్య బృందం ఖికూచిపూడి నృత్యోత్సవం ఖి నిర్వహించారు. ఊతుకాడు వెంకటసుబ్బాఅయెర్, రామదాసు కీర్తనం, గీతం, కొలువైతివా రంగ సాయి, నోటుస్వరం, స్వరపల్లవి, శివ తాండవం మొదలైన అంశాలను లాస్య ప్రియా, అఖిల, హరిచందన, వాసవి రితిక, కావ్య, అభిజ్ఞ, శాన్వి, ప్రణవి, కావ్య, దీత్య నందన్, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. డాక్టర్ వాంగిపురం నీరజ దేవి, యక్షగాన కంఠీరవ డాక్టర్ పసుమర్తి శేషు బాబు, సంగీత నాటక అకాడమీ అవార్డీ డాక్టర్ రాధేశ్యామ్ ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను సత్కరించారు.

## నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

**సరూర్‌నగర్, మే 27 ప్రభాతవార్త:** విద్యుత్ మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు సందర్భంగా మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం అదే విధంగా మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని పహాడీషరీఫ్ ఎఇ ఎల్‌వి సత్యనారాయణ, బాలాపూర్ ఎఇ పర్లపెల్లి రాజు తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఎర్రగుంట, హుడా స్కూల్, అలీనగర్ విద్యుత్ ఫీడర్ల పరిధిలోని షాహిన్‌నగర్, ఎర్రకుంట, సాదత్‌నగర్, టూర్ కాలనీ, తయ్యబా కాలనీ, జమ్‌జమ్ కాలనీ, అబూబాకర్ కాలనీ, జాబ్రి కాలనీ, జిమ్ గల్లి, ఎంఎంసి మెడికల్, అలేన్ కాలనీ, వాదీ ఒమర్, రోషన్ హోటల్, అలీనగర్, మినార్ కాలనీలలో విద్యుత్ సరఫరా ఉండదు. అదే విధంగా మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కుబా కాలనీ, మహ్మద్‌నగర్, బాబానగర్, వాది-ఎ-సాలన్, బాబా నగర్ రోడ్ నెంబర్ 1 నుండి 8 వరకు, జల్‌పల్లి గేట్, ఆల్ జాబ్రి కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.

## సిఎం రేవంత్‌రెడ్డితో పరమేశ్వర్‌రెడ్డి బేటి

**ఉప్పల్, మే 27 ప్రభాతవార్త :** సిఎం రేవంత్‌రెడ్డితో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎం.పరమేశ్వర్‌రెడ్డి సోమవారం బేటి అయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి నియోకజవర్గంలోని సమస్యలను చర్చించినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఉప్పల్ భగాయత్‌లో రూ.27 కోట్లతో మంచినీటి సరఫరా, బోడుప్పల్ మురుగునీటి సమస్య, సెవెన్‌హిల్స్, పద్మావతికాలనీ, శ్రీశ్రీనగర్‌లో భూగర్భ డ్రైనేజీ పనులు చేపట్టాలని సిఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవించినట్లు తెలిపారు. కొత్త పనులను నిధులు మంజూరు చేయడంతోపాటు, పాత పనులు వేగంగా సాగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఈదురుగాలులలకు విరిగి పడిపోయిన మహా వృక్షాలు

## చెట్లు పడిపోవడంతో పూర్తిగా నుజ్జునుజ్జయిన వాహనాలు



కారు, ఆటోలపై మహా వృక్షం కూలిపడిపోవడంతో నుజ్జునుజ్జయిన దృశ్యం



ఈదురు గాలులకు కాలనీలలో విరిగి పడిపోయిన వృక్షాలు

**వనస్థలిపురం, మే 27 ప్రభాతవార్త :** వనస్థలిపురం, బియన్.రెడ్డినగర్ డివిజన్లలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో కురిసిన కొద్దిపాటి భారీ వర్షానికి వివిధ ప్రాంతాల్లో భారీ చెట్లు విరగిపోవడంతోపాటు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీంతో వివిధ ప్రాంతాలకు వెళ్లే కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గణేష్ టెంపుల్ వద్ద భారీవృక్షము కూలి కారు, ఆటోపై పడింది. ఆటో వద్ద తాటి ముంజలు అమ్మే వారికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. కారు, ఆటో పూర్తిగా ధ్వంసమై పోయాయి. అదే విధంగా రత్నదీప్ సూపర్ మార్కెట్, సచివాలయనగర్ రైతు బజార్ సమీపంలో చెట్లు కూలి రోడ్లపై పడ్డాయి. సుమారు అర గంట సేపు కురిసిన వర్షంతో పాటు ఈదురు గాలులకు కాలనీలు బీభత్సంగా మారాయి. సమాచారం అందుకున్న సంబందిత మున్సిపల్ సిబ్బంది విరిగిన చెట్లను తొలగించే చర్యలు చేపట్టారు.

## పనుల్లో నాణ్యత పాటించాలి : బన్నాల గీత



సివరేజీ పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ గీత ప్రవీణ్ తదితరులు

**ఉప్పల్, మే 27 ప్రభాతవార్త :** చిలుకానగర్ సాయిరాంనగర్ కాలనీలో చేపడుతున్న సివరేజీ పైప్‌లైన్ పనుల విషయంలో నాణ్యత పాటించాలని స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం జలమండలి మేనేజర్ సత్యనారాయణతో కలిసి పలు ప్రాంతాల్లో ఆమె పర్యటించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ బన్నాల గీత మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ దశల వారిగా పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా పనులు ఆలస్యం అయ్యాయని, వచ్చే వర్షకాలంలోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కాంట్రాక్టర్లు పనుల విషయంలో నాణ్యత పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండల్‌రెడ్డి, కార్యదర్శి కె.జగన్,బాలు, శ్యామ్, కాలనీ సభ్యులు దుర్గాప్రసాద్, నరసింహ్, వేణుగోపాల్‌రెడ్డి, వర్మ, సాంబశివశాస్త్రి, రూమి, ప్రసాద్, సునంద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలి : హరి



గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ 2 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మేనేజర్ హరి

**మలక్‌పేట, మే 27 ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యమని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని దిల్‌సుక్‌నగర్ ఆర్టీసి డిపో మేనేజర్ హరి పేర్కొన్నారు. డిపోలో జరిగిన కార్యక్రమంలో గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ 2 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 1వ తేదీవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఆర్టీసి ఉద్యోగులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆరోగ్య సంరక్షణకోసం ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, సోలిపురం బుచ్చిరెడ్డి, జిఎన్ రెడ్డి, అశోక్, లలిత, ఇందు, సౌమ్య, నసీర్, సతీష్, ఆకాష్, డాక్టర్ భగీరథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి : బిజెపి



జలమండలి మేనేజర్‌తో బేటి అయిన ఉప్పల్ బిజెపి నేతలు, కార్యకర్తలు

**ఉప్పల్, మే 27 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్‌లో ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు బిజెపి నేతలు సోమవారం అధికారులను కలిసి విన్నవించారు. బిజెపి డివిజన్ అధ్యక్షుడు రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు గోరిగె కృష్ణ, రావుల బాలకృష్ణగౌడ్, మద్దెల పద్మ, దువ్వాల రమేష్, ఈదులకంటి నవీన్, శాంతిరామ్ తదితరులు పలువురు అధికారులను కలిసి విన్నవించారు. డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, రోడ్ల తవ్వకాలు పూర్తి చేయాలని కోరారు. అదే విధంగా డివిజన్‌లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని, సమస్య పరిష్కరించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్‌రెడ్డిని కలిసి విన్నవించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## రాంశంకర్‌నగర్‌లో సివరేజీ పైప్ లైన్ పనులు



పైప్‌లైన్ పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, మే 27 ప్రభాతవార్త :** రామంతాపూర్ డివిజన్ రాంశంకర్‌నగర్‌లో చేపడుతున్న సివరేజీ పైప్‌లైన్ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగాజరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాంశంకర్‌నగర్‌లో రూ.12 లక్షల వ్యయంతో సివరేజీ పైప్‌లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పెండింగ్‌లో పనులు త్వరగా పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని ఆమె తెలిపారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాలనీ నేతలు ముస్తాక్, నారాయణదాసు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, మే 27 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ ఎఇ నిఖిల్ తెలిపాఉ. ఉప్పల్ సిడిఎఫ్‌డి పీడర్ పరిధిలోని జిహెచ్‌ఎంసి కార్యాలయం, రెవెన్యూ కార్యాలయం, ఆరోగ్య కేంద్రం, ఎస్ఇ కార్యాలయం, పోలీస్‌స్టేషన్ తదితర ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా 11 కెవి బోడుప్పల్ పీడర్ పరిధిలోని ఉప్పల్ ప్రధాన రహదారి, సాయిరాంకాలనీ, టిఎక్స్ ఆసుపత్రి, పాత భరత్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఉప్పల్ భగాయత్ పరిధిలోని 11 కెవి హైదరాబాద్ సెక్యూరిటీపీడర్ పరిధిలోని ఐడిఏ పరిధిలో ఐడిఏ ఉప్పల్,హైదరాబాద్ సెక్యూరిటిస్, పెర్రోకాస్ట్, మధు ఫూడ్స్, ఎడ్‌ఉడ్, నుస్రత్ మెటల్స్ తదితర ప్రాంతాల్లో మధ్యాహ్నం 3గంటలనుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. **రామంతాపూర్‌లో...** రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి శ్రీనివాసపురం పీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉదయం 11 గంటల నుంచి 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రాములు తెలిపారు. శ్రీనివాసపురం, యాదయ్య హోటల్, కామాక్షిపురం, వెంకట్‌రెడ్డినగర్, నవరంగ్‌గూడ తదితరప్రాంతాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు. అదే విధంగా 11కెవి పిఎస్ కాలనీ పరిధిలోని పిఎస్ కాలనీ, శ్రీనివాసపురం, ఆంధ్రాబ్యాంక్ ఏరియా తదితర ప్రాంతాల్లో సాయంత్రం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రాములు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

## మహారాష్ట్ర రోడ్డు ప్రమాద మృతుని కుటుంబానికి సబితారెడ్డి పరామర్శ



శ్రీకర్ తల్లిదండ్రులను పరామర్శిస్తున్న సబితా ఇంద్రారెడ్డి

**సరూర్‌నగర్, మే 27 ప్రభాతవార్త:** మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడ సీతా హోమ్స్ కాలనీకి చెందిన యువకుడు శ్రీకర్ దుర్మరణం చెందడం బాధాకరమని ఎమ్మెల్యే, మాజీ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాద మృతుడు శ్రీకర్ తండ్రి శివరాజ్ మాథుర్‌తో పాటు తల్లి, ఇతర కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు. ప్రమాద వివరాలను తెలుసుకున్న ఆమె మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, కార్పొరేటర్లు బొక్క రాజేందర్‌రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, నాయకులు సిద్దాల అంజయ్య, మేకల రవీందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుకుని ఉన్నత స్థాయిని అధిరోహించాలి : ఉప్పల శ్రీనివాస్‌గుప్త



విద్యార్థినికి పురస్కారం అందజేస్తున్న ఉప్పల తదితరులు

**మలక్‌పేట, మే 27 ప్రభాతవార్త :** విద్యార్థులు కష్టపడి ఉన్నత స్థాయికి ఎదగాలని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో - కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పేర్కొన్నారు. శిల్ప క్రియేషన్స్ అండ్ ఆర్ట్స్ కాపర్తి కాన్సర్ ఫౌండేషన్ ట్రస్ట్, బాలాజీ చారిటబుల్ ట్రస్ట్ తిరుపతి, శిల్ప ఆర్ట్స్ చైర్మెన్ కాపర్థి ప్రకాశ్ ఆధ్వర్యంలో 2023-24సంవత్సరంలో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 55 మంది విద్యార్థులకు పురస్కారాలు సన్మానించి, 10 ఆదర్శ జంటలకు పురస్కారాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్ మాట్లాడుతూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాలు మునుముందు కొనసాగించాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్‌వి కుమార్, ఎంఎల్‌ఆర్ గుప్త, సాయి బాబా దేవాలయం చెర్మెన్ గుండ మల్లయ్య, బచ్చు గంగాధర్ గుప్త, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ళ ఎంపీగా కొండా గెలుపు ఖాయం



కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని కలిసిన అందెల శ్రీరాములు, కార్పొరేటర్లు, నాయకులు

**సరూర్‌నగర్, మే 27 ప్రభాతవార్త:** చేవెళ్ళ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గెలుపు ఖాయమని మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, సింగిల్ విండో మాజీ చైర్మన్ అందెల శ్రీరాములు యాదవ్ స్పష్టం చేశారు. విశ్వేశ్వర్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి అందెల పలువురు నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని, ఆయన సతీమణి సంగీతారెడ్డిని ఆయన కలిశారు. అనంతరం శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ ఎంపి ఎన్నికల ఫలితాల్లో చేవెళ్ళలో బిజెపి విజయం స్పష్టమవుతుందని అన్నారు. ఎన్నికల్లో కొండా గెలుపు కోసం పని చేసిన కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## తెలంగాణలో ఎంపి స్థానాలు బిజెపివే: కొలన్

తెలంగాణలో అత్యధిక పార్లమెంట్‌స్థానాల్లో బిజెపి గెలవబోతున్నదని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, సింగిల్ విండో మాజీ ఛైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. సోమవారం మీర్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన పలువురు కార్పొరేటర్లు, నాయకులతో ఆయన చేవెళ్ళ బిజెపి ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపి ఎన్నికల ఫలితాలు బిజెపికి అనుకూలంగా రాబోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కంటే బిజెపికి ఎక్కువ పార్లమెంట్ స్థానాలు వస్తాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి డిసిసి ఆధ్వర్యంలో నెహ్రూ 60వ వర్ధంతి

**సరూర్‌నగర్, మే 27 ప్రభాతవార్త:** మాజీ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 60వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. స్వాతంత్ర్యానంతరం నెహ్రూ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతికి మార్గం చూపిన మహానేత మాజీ ప్రధాని నెహ్రూ : శ్రీలతశోభన్‌రెడ్డి



నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

**తార్నాక, మే 27 ప్రభాతవార్త :** దేశ ప్రగతికి మార్గం చూపిన దార్శనికుడు మాజీ ప్రధాని పండిట్ నెహ్రూ అని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ వర్ధంతి సందర్భంగా డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్‌రెడ్డితో కలిసినెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ దేశాన్ని ప్రగతిపథంలో నడిపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ ప్రసిడెంట్ పవన్ కళ్యాణ్ తధితరులు పాల్గొన్నారు.